వచనగీత

*

శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

వెల రూ. 1-25

ప్రథమ ముద్రణము
1000 ప్రతులు
1978

ముద్రణ :
శ్రీ వరలక్ష్మి ప్రెస్
6-1-778, ఖైరతాబాదు
హైదరాబాదు-500 004

Rs - 2 = 0 0
వెల: రూ 1-25

వ చ న గీ త

1 వ అధ్యాయము

అర్జున విషాద యోగము

పార్థుడు అక్కడ ఉన్న తండ్రులనూ తాతలనూ ఆచార్యులనూ
మేనమామలనూ అన్నదమ్ములనూ కొడుకులనూ మనుమలనూ సఖు
లనూ మామలను హితైషులను రెండు సేనలలోనూ చూచాడు. అలా
(చంపడానికీ చావడానికి) సన్నద్ధులైన బంధువు లందరినీ సమీక్షించి
అర్జునుడు పరమ కృపావిష్టుడై 27

దుఃఖపడుతూ ఇలాగ అన్నాడు. యుద్ధానికి సిద్ధముగా ఉన్న ఈ
బంధు జనాన్ని చూచి, 28

శిథిలమౌతోంది నా శరీరము- నోరు ఎండుతున్నది. వణకుతోంది
ఒళ్ళు, గగుర్పాటూ పుడుతున్నది. 29

గాండీవము చేతులోంచి జారిపోతోంది. శరీరము మంట పెడు
తోంది. నిలబడ లేక పోతున్నాను, నా మనస్సు (గిర్రున) తిరుగుతున్న
ట్లున్నది. 30

విపరీతమైన శకునాలు కనబడుతున్నాయి. యుద్ధములో బంధు
వుల్ని చంపిన తర్వాత (పొందదగిన) శ్రేయస్సు ఏమిటో కనబడడం
లేదు. 31

నేను విజయం కోరను కృష్ణా, రాజ్యమూ సుఖమూ కూడా వద్దు.

ఏమిటి మనకు రాజ్యము వల్లా? (వీరందరూ పోయిన తర్వాత) భోగాల వల్లా జీవితము వల్లనైనా ప్రయోజనము ఏమిటి? 32

ఎవరి కోసమనిరాజ్యమూ భోగాలు కోరామో వారందరూప్రాణం మీదా ధనముమీదా ఆశవదిలి యుద్ధము కోసము నిలబడ్డారు 33

ఆచార్యులూ తండ్రులూ కొడుకులూ, అలాగే పితామహులూ మేనమామలూ మనమలూ బావమరుదులూ సంబంధులూను. 34

వీరివి చంపడానికి (నేను) ఇష్టపడను,వారు నన్ను చంపబోయినా సరే, త్రైలోక్యరాజ్యము కోసమేనా సరే; (ఇక) భూలోకము కోసమా? 35

మనకు ధార్తరాష్ట్రిలను చంపి ఏం సంతోషము కలుగుతుందీ? పాపమే పట్టు కుంటుంది మనకి వీరిని చంపినా. 36

కనక మన బంధువులైన ధార్తరాష్ట్రిలను మనము చంప వలసిన వారము కాము. స్వజనమును చంపి సుఖులము ఎట్లు కాగలము? 37
లోభోపహత మనస్కులై వాళ్లు కులక్షయము చేసిన దోషమూ మిత్రద్రోహ పాపమూ చూడకపోయినా 38

కులక్షయము చేసిన దోషము చక్కగా గుర్తించిన మనకు ఈ పాపమునుండి తప్పించు కోడము ఎందుకు తెలియదూ ? 39

కులక్షయము వల్ల నశిస్తాయి సనాతనములై కులధర్మాలు

ధర్మము నశిస్తే కులమంతా అధర్మరముపై పే తిరిగిపోతుంది. 40
అధర్మము వైపు తిరితే పూర్తిగా చెడి పోతారు కుల స్త్రీలు.

స్త్రీలు చెడితే వర్ణసంకరము అయిపోతుంది. 41

సంకరము, కులము చెరిచిన వారికీ కులానికీ నరకము కొసమే.

పిండోదక క్రియలు లోపించి వీరి పితరులనూ అధోగతి పొందుతారు 42

కుల నాశకుల వర్ణసంకరకారకములైన ఈ దోషాలవల్ల జాతి ధర్మాలూ శాశ్వతములైన కులధర్మాలూ నాశన మౌతాయి. 43

కుల ధర్మాలు నశించిన మనుష్యులకు నరకము లోనే నివాసము ఎప్పుడూ కలుగుతుందని విటాము. 44.

అయ్యో. మహాపాపము చెయ్యడానికి సిద్ధమయాము రాజ్యసుఖ లోభము వల్ల స్వజనాన్ని చంపడానికి ఉద్యమించి. 45

ప్రతీకారము చెయ్యకా శస్త్రము ధరించకా ఉన్న నన్ను శస్త్ర పాణులై ధార్తరాష్ట్రులు యుద్ధంలో చంపితే అది నాకు మంచికే అవుతుంది. 47

ఇలాగ చెప్పి యుద్ధములో రథము మీద ధనుస్సూ బాణాలూ వదలి శోకముతో చలించిన మనస్సుతో చతికిల బడ్డాడు అర్జునుడు. 47

ఇది అర్జున విషాదయోగమనే ప్రథమాధ్యాయము.

-: o :-

రెండో అధ్యాయము

సాంఖ్యయోగము

ఆ రీతిగా జాలితో నిండి కళ్ల నిండా నీరు పెట్టుకుని దుఃఖిస్తూన్న అర్జునుడితో ఈ మాటలన్నాడు మధుసూదనుడు.

'ఎక్కడిదీ కశ్మలము - అనార్యమూ అస్వర్గ్యమూ అపకీర్తికరమూ ఈ విషమ సమయములో నీకు దాపురించింది ? 2

పిఱికితనము పొందకు అర్జునా ఇది నీకు తగదు. క్షుద్రమైన హృదయ దౌర్బల్యము విడిచిలే." అర్జునుడు అన్నాడు. 3

"ఎలాగ కృష్ణా భీష్మణ్ణీ ద్రోణుణ్ణీ - పూజార్హులను యుద్ధములో బాణాలతో ఎదిరించడము ? 4

మహానుభావులైన గురువులను చంపడము కన్న ఈ లోకములో భిక్షాన్నము తినడమేనా శ్రేయమే. గురువులను చంపితే వారి నెత్తురు పూసిన అర్థ కామ భోగాల్ని తిన్నవాణ్ణి అవుతాను. 5

మనకు ఏది శ్రేష్ఠమో దానినీ తెలుసుకోలేకుండా ఉన్నాము. మనమే జయిస్తామో మనలను వారే జయిస్తారో ? ఎవరిని చంపి జీవించనూ కోరమో వారే ఎట్ట ఎదుట నిలిచి ఉన్నారు. 6

కార్పణ్య దోషమువల్ల ధర్మసమ్మూఢుడనై నిన్ను అడుగుతున్నాను. ఏది శ్రేయస్సని నిశ్చయించబడినదో దానిని నాకు చెప్పు. నేను నీకు శిష్యుడను. నిన్ను శరణు పొందిన నన్ను శాసించుము. 7

భూమిపైన సములే లేక సమృద్ధమైన రాజ్యమునూ సురుల మీద అధిపత్యమునూ పొందినా ఒళ్లంతా తాపమెత్తించే నా దుఃఖాన్ని ఏది పోగొట్టుతుందో కనుక్కోలేక పోతున్నాను.' 8

ఇలాగ కృషుడితో చెప్పి "నేను యుద్ధము చెయ్యనని ఊరికే కూర్చున్నాడు అర్జునుడు. 9

రెండు సేనల మధ్య దుఃఖిస్తున్న అర్జునుడితో శ్రీ కృషుడు చిరు నవ్వుతో ఇలాగ అన్నాడు. 10

అశోచ్యులైన వారిని గురించి శోకించావు. (మళ్లీ) ప్రజ్ఞావాదము కూడా పలుకుతున్నావు. ప్రాణాలు పోయిన వారిని గురించి కాని ప్రాణాలు పోవని వారిని గురించి కాని పండితులు శోకించరు. 11

నేను ఒకప్పుడునూ లేకపోవడమన్నది లేనేలేదు, నీవైనామా, ఈ రాజులూనూ, ఇకమీదట మనము అందరమూ లేకపోతామన్నదీ లేదు. 12

దేహికి ఏ రీతిగా ఈ దేహములో కౌమారం, యౌవనం, ముదిమీ కలుగునో అలాగే దేహాంతరప్రాప్తి కలుగుతుంది. ధీరులు అందుకు మోహము చెందరు. 13

(శబ్ద స్పర్శరూపరస గంధములనే) మాత్రల స్పర్శ శీతోష్ణ ములూ సుఖదుఃఖములూ ఇస్తుంది. అవి వచ్చిపోతూ ఉంటాయీ అనిత్యములు. వాటిని ఓర్చుకో. 14

ఏ పురుషుణ్ణి ఇవి వ్యధపెట్టలేవో ఆధీరుడు దుఃఖసుఖములను సమంగా చూసేవాడు, అమృతత్వానికి తగినవాడు. 15

అసత్తైన దానికి (సర్వదా) ఉనికిలేదు. సత్తైనదానికి (ఎప్పుడేనా)

లేకపోడము లేదు. ఈ రెండింటి సంగతీ తత్త్వదర్శులచేత చూడ బడినది. 16

ఈ సర్వమూదేనిచేత వ్యాపించబడి ఉన్నదో దానిని నాశము లేవి దానినిగా తెలుసుకో. ఈ అవ్యయపదార్థమునకు వినాశము కలి గించడానికి ఎవడూ అర్హుడు కాడు. 17

నిత్యుడూ వినాశము లేనివాడూ అప్రమేయుడూ అని చెప్పబడిన శరీరియొక్క ఈ దేహములు అంతముకలవి. కనుక నీవు యుద్ధము చెయ్యి. 18

ఎవడు వీనిని చంపేవాడిగా (ఎవడు వీనిని) చంపబడేవాడిగా తలు స్తాడో, ఇద్దరూ తెలిసినవారు కారు. ఈ శరీరి చంపడమూలేదూ చంప బడడమూలేదు. 19

ఈ ఆత్మ ఎప్పుడునూ పుట్టడమూలేదు, చావడమూలేదు. ఇది వరకు ఉండి మళ్లీ లేకపోయేవాడూ కాడు. పుట్టనివాడూ నిత్యుడూ శాశ్వతుడూ పురాతనుడూ.ఇతడు చంపబడడు శరీరము చంపబడినా. 20

టీనివి అవినాశిగా నిత్యముగా అజముగా అవ్యయముగా ఎవడు తెలుసుకుంటున్నాడో ఆ పురుషుడు ఎవనిని ఎట్లు చంపిస్తాడూ? చంపుతాడు? 21

వస్త్రాలు-జీర్ణాలైన వాటిని-ఏ రీతిగా విడిచేసి కొత్తవాటిని ఇత రాలను నరుడు గ్రహిస్తాడో అలాగే దేహి జీర్ణములైన శరీరాలను విడి చేసి కొత్తవి ఇతరాలను పొందుతాడు.

టీనిని శస్త్రములు ఛేదించలేవు. టీనిని అగ్ని దహించలేదు. నీరూ టీనిని తడపలేదు, గాలి ఇగర్చలేదు. 23

భేదింపబడే వాడుకాడు, కాల్చబడేవాడుకాడు, తడపబడేవాడుకాడు ఇగర్చబడేవాడుకాదు. నిత్యుడూ, సర్వగతుడూ స్థాణువూ అచలుడూ సనాతనుడూ. 24

అవ్యక్తుడు, అచింత్యుడు, అవికార్యుడు అని చెప్పబడు తున్నాడు. కనుక దీనిని ఇలాగ తెలుసుకుని నీవు దుఃఖించరాదు. 25

ఒకవేళ దీనిని ఎప్పుడూ పుట్టేదానిగానూ చచ్చేదానిగానూ తలు స్తావేమో ? అప్పుడేనా నీవు విచారించరాదు.

పుట్టినవానికి చావు ఉన్నదే: చచ్చినవానికి పుట్టుకా ఉన్నదే. ఆ రీతిగా,తప్పించడానికి వీలులేని విషయములో నీవు విచారించకూడదు.27

భూతములు ఆదిలో అవ్యక్తములూ మధ్యలో వ్యక్తములూను. మరణించిన తర్వాత అవ్యక్తములే. ఆ విషయములో దుఃఖము ఎందుకూ ? 28

ఒకడు దీనిని ఆశ్చర్యమునువలె చూస్తాడు. ఇంకొకడు ఆశ్చర్యమునువలె చెపుతాడు. మరి ఒకడు ఆశ్చర్యమునువలె వింటాడు. దీనిని విని ఇంకొకడు తెలుసుకోడు.

సర్వుల దేహములందలి దేహినిత్యమూ అవధ్యమూను. కనుక సర్వభూతముల గురించిన్నీ నీవు శోకించరాదు. 30

స్వధర్మమును గుర్తించి అయినా నీవు చలించకూడదు. క్షత్రియునకు ధర్మయుద్ధముకంటె శ్రేయమైనది ఇంకొకటి లేదు.

యదాలాభముగా ప్రాప్తమైనదీ తెఱచిన స్వర్గద్వారమువంటిదీ అయిన ఇలాటి యుద్ధము దొరికిన క్షత్రియులు సుఖులు.

నువ్వు ఈ ధర్మయుద్ధం చేయకపోతే స్వధర్మమూ కీర్తీ విడిచి పాపము పొందుతావు. 33

జనులు చిరకాలము నీ అపకీర్తిని కథలుగా చెప్పుకుంటారు. గౌరవము కలవాడికి అపకీర్తి మరణముకన్నా ఎక్కువది.

ఎవరివల్ల నీవు గౌరవింపబడి ఇప్పుడు చులకన అవుతావో ఆ మహారథులు నీవు భయంచేత యుద్ధము చేయక మరలినవాడని అనుకుంటారు. 35

అవాచ్య వాదాలెన్నో అంటారు నీ శత్రువులు. నీ శక్తిని నిందిస్తారు. అంతకంటె దుఃఖమేమున్నది నీకు ? 36

చచ్చిపోతే స్వర్గము ప్రాప్తిస్తుంది. జయిస్తే రాజ్యము అనుభవిస్తావు. కనక యుద్ధానికి కృతనిశ్చయుడవై లే 37

సుఖదుఃఖములూ లాభాలాభములూ జయాపజయములూ సమము చేసుకుని యుద్ధానికి సిద్ధపడు. అప్పుడు పాపము పొందవు 38

ఇది ఆత్మ విషయికమైన సాంఖ్యము. ఇక బుద్ధియోగమును విను. దానివల్ల కర్మబంధము విడవగలవు 39

దీనికి అభిక్రమనాశము అన్నది లేదు, దానివల్ల ప్రత్యవాయమూ లేదు. కొంచెము చేసినా మహద్భయమునుంచి రక్షిస్తుంది. 40

వ్యవసాయాత్మికుల బుద్ధి ఒకటే. అవ్యవసాయుల బుద్ధి అనేక శాఖలుగా ఉంటుంది. 41

వేదవాదరతులు స్వర్గాదులకంటె అన్యములు లేవని పూలవంటి వాక్యాలు చెప్తారు. 42

అవి జన్మకర్మ ఫలప్రదాలంటారు, అవి ఎక్కువ క్రియావిశేషములతోకూడి ఉంటాయి భోగైశ్వర్యములు సంపాదించడానికే భోగైశ్వర్య ఆసక్తి కలవారికి సమాధిలో వ్యవసాయాత్మిక బుద్ధి నిలవదు. 44

వేదాలు త్రైగుణ్యవిషయాలే చెప్తాయి. నీవు త్రిగుణాలలో దేనినీ ఆశ్రయించకు. నిర్ద్వంద్వుడవూ నిత్యసత్త్వుడవూ నిర్యోగక్షేముడవూ ఆత్మజ్ఞానివీ అవు. 45

అంతటా నీరు ఉన్నప్పటికీ బావులందువలెనే (అంతటా సత్యమున్నా) బ్రాహ్మణులకు వేదములలో తెలుస్తుంది. 46

కర్మ చేయడమే నీకు అధికారము, ఫలమునందు ఎప్పుడూవద్దు. కర్మఫలహేతువు కాకుము. (అలాగని) అకర్మ ఆశ్రయము వద్దు నీకు 47

యోగముతో చెయ్యికర్మలు, సంగము విడిచి, సిద్ధి అసిద్ధులను సమము చేసుకో. సమత్వమునే యోగమంటారు, 48

బుద్ధియోగముకంటె కర్మ చేయడము చాలా తక్కువ గదా ? ఆ బుద్ధిని శరణుపొందు. ఫలహేతుకర్మలు చేసేవారు అల్పులు.

బుద్ధియుక్తులు ఇహమునందే సుకృత దుష్కృతములను విడిచేస్తారు. కనుక యోగానికి సిద్ధపడు. కర్మసుకౌశలమే యోగము.

బుద్ధియుక్తులు కర్మవలన కలిగిన ఫలమును విడిచి, జన్మబంధవినిర్ముక్తులై దుఃఖములేని పదమునకు పోవుదురు. 51

ఎప్పుడు నీ బుద్ధి మోహమును దాటుతుందో అప్పుడు వినవలసిన-, విన్న-, దానియందు నిర్వేదము పొందగలవు. 52

వేదవాక్యాలు విని కలతబడ్డ నీ బుద్ధి ఎప్పుడు సమాధిలో నిశ్చల

ముగా ఉండునో అప్పుడు యోగము పొందగలవు. 53

"అలాటి సమాధిలో ఉండే స్థితప్రజ్ఞుడు ఎట్లు మాట్లాడును? ఎట్లుండును? ఎట్లు సంచరించును?"

"ఎప్పుడు మనోగత సర్వకామములనూ విడిచేసి ఆత్మయందే సంతుష్టికలవాడౌతాడో అప్పుడు స్థితప్రజ్ఞుడనబడతాడు.

దుఃఖసమయాలలో అనుద్విగ్న మనస్కుడూ సుఖసమయాలలో అస్పృహతలేనివాడూ, రాగ భయ క్రోధములు పోయినవాడూ స్థితధీః అని మునులంటారు.

ఎవడు సర్వత్రా అభిమానములు లేక అప్పటప్పుట ప్రాప్తించే శుభాశుభాలకు సంతోషించకా ద్వేషించకా ఉంటాడో వాని ప్రజ్ఞ సుప్రతిష్ఠితము. 57

ఎప్పుడు ఒకడు కూర్మము తన అవయవములనువలె ఇంద్రియార్థములనుండి ఇంద్రియములను అన్నిటిని వెనుకకు మరల్చుచున్నాడో అతని ప్రజ్ఞ ప్రతిష్ఠితము. 58

నిరాహారుడైన దేహికి విషయములు-వాసనమినహాగా - తొలగుతాయి. పరమును చూస్తే ఆ వాసనకూడా తొలిగిపోతుంది. 59

ప్రయత్నము చేస్తున్నవాడైనా విద్వాంసుడైన పురుషుని ఇంద్రియాలు ప్రమాదకరంగా మనస్సును బలాత్కారంగా హరిస్తాయి.

ఇంద్రియాలన్నిటినీ అదుపులో ఉంచుకుని నాయందాసక్తుడై ఉండవలెను. ఎవని ఇంద్రియములు వశవర్తులై ఉన్నవో అతని ప్రజ్ఞ ప్రతిష్ఠితము. 61

విషయములను తలచుకుంటున్న పురుషునికి వాటియందు ఆసక్తి

కలుగుతుంది. సంగముతో కోరిక కలుగుతుంది. కోరిక (తీరక పోవుట) వలన క్రోధము కలుగుతుంది.

క్రోధమువల్ల సమ్మోహమూ సమ్మోహమువల్ల స్మృతి విభ్రమమూ స్మృతి భ్రంశంతో బుద్ధినాశమూ, దానివల్ల పూర్తి పతనమూను.

విధేయాత్ముడు రాగ ద్వేషవియుక్తములూ ఆత్మ వశ్యములూ అయిన ఇంద్రియాలతో విషయముల చరిస్తున్నా ప్రసా ప్రసాదమ నస్కుడు గానే ఉంటున్నాడు. 64

ప్రసాదమువల్ల ఇతనికి దుఃఖహాని కలుగుతుంది. అతని బుద్ధి అతి శీఘ్రముగా స్థిరమై పోతుంది గాదా? 65

అయుక్తునికి బుద్ధి కలగదు. అయుక్తునికి (అనుభవమే కాని) భావన కూడా కలగదు. భావమేనా లేనివానికి శాంతీ కలుగదు. అశాంతునికి సుఖమెక్కడిది? 66

చరించే ఇంద్రియాలలో మనస్సు అనుసరించేది ఏది ఉన్నదో అది మనస్సు యొక్క వివేకమును నీటిలోని ఓడను గాలి వలె హరించు కొని పోతున్నది. 67

కనుక ఎవని ఇంద్రియములు ఇంద్రియార్థముల నుండి పూర్తిగా విగ్రహించబడినచో వాని ప్రజ్ఞ ప్రతిష్ఠితము. 68

సర్వభూతములకూ ఏది నిశయో, దానియందు సంయమి జాగర్తి ఏది భూతములకు జాగ్రతో దానిని ముని రాత్రిగా దర్శిస్తాడు. 69

పూర్తిగా నిండి అచల ప్రతిష్ఠగల సముద్రమును నదీ జలములు ప్రవేశించినట్లుగా, సర్వకామములూ ఎవనిలో ప్రవేశిస్తున్నవో అతడు శాంతిని పొందుతున్నాడు కామములు కోరే వాడు పొందడు. 70

సర్వ కామములూ విడిచి నిస్పృహతో నిర్మముడై విరహం కార ముగా చరిస్తాడో అతడు శాంతి పొందుతాడు.

ఇది బ్రహ్మస్థితి. పొందిన(వాడు) మోహము చెందడు. అంత్య కాలము నందున్నా ఈ స్థితి యందు నిలిచి బ్రహ్మ నిర్వాణమును పొందుతున్నాడు.

ఇది సాంఖ్యయోగమనే ద్వితీయాధ్యాయము.

-: o :-

3వ అధ్యాయము

కర్మయోగము

'బుద్ధి కర్మము కంటె శ్రేష్ఠమైనదని నీ మతమైతే భయంకర మైన కర్మ యందు నన్నెందుకు నియోగిస్తున్నావు?

కలిసి పోతున్నట్లున్న వాక్యముతో నా బుద్ధిని కలవర పెట్టాలన్న ట్లున్నావు. నేను దేని చేత శ్రేయస్సును పొందగలనో ఆ ఒక్క దానిని నిశ్చయించి చెప్పు.' 2

"పూర్వము ఈ లోకములో నా చేత రెండు విధాలైన నిష్ఠ చెప్ప బడింది. సాంఖ్యులకు జ్ఞానయోగమూ యోగులకు కర్మయోగమూను 3

కర్మ ఆరంభించ నంత మాత్రాన పురుషుడు నైష్కర్మ్యం పొం దడు. సన్న్యాసము వల్లనే సిద్ధిని సరిగా పొందడు. 4

ఏ కర్మా చేయకుండా క్షణమైనా ఎవడూ ఎప్పుడూ కూర్చోడు ప్రకృతివల్ల పుట్టిన గుణములవలన ఎవడేనా అవశుడై కర్మచేస్తునే ఉంటాడుగదా? 5

కర్మేంద్రియములను అణచిపెట్టి మనసుతో ఎవడు ఇంద్రియార్థ ములను స్మరిస్తూ ఉన్నాడో వాడు మూఢాత్ముడు మిథ్యాచారుడనబడు తున్నాడు. 6

ఎవడు ఇంద్రియాలను మనసుతో నియమించి, కర్మేంద్రియా ములచేత కర్మయోగమును అసక్తుడై ఆరంభిస్తాడో వాడు శ్రేష్ఠుడు. 7

నీవు నియమితమైన కర్మచెయ్యి. అకర్మకంటె కర్మ ఎక్కువదిగదా ? అకర్మతో శరీరయాత్రకూడా సిద్ధింపనేరదు. 8

యజ్ఞార్థమైన కర్మకంటె అన్యమైన కర్మచే ఈ లోకము కర్మబంధముచేత కట్టువడి ఉన్నది. తదర్థమైన కర్మను ముక్తసంగుడవై చక్కగా చెయ్యి. 9

ప్రజాపతి పూర్వము యజ్ఞములచేర్చి ప్రజలను సృష్టించి, 'దీనిచేత వృద్ధిని పొందుడు ఇది మీకు ఇష్టకామములనిచ్చునుగాక' అని పలికెను. 10

'దేవతలను దీనివల్ల సంతోషపరచుడు; ఆదేవతలు మిమ్ము సంతోషపరచుదురు. పరస్పరము సంతోషపరచువారై పరమ శ్రేయస్సును పొందగలరు (మీరు) 11

యజ్ఞములచేత సంతోషపెట్టబడిన దేవతలు మీకు ఇష్టములైన భోగములు ఇస్తారుకదా ? వారిచేత యియ్యబడిన వాటిని వారికి సమర్పించకనే ఎవడు భుజిస్తాడో వాడు దొంగయే అవుతాడు 12

యజ్ఞశేషాన్నమును భుజించే సజ్జనులకు అన్ని పాపములూ పోతాయి ఎవరైతే తమకోసమే వండుకుంటున్నారో వారు పాపాన్నే తింటున్నారు. 13

అన్నమువల్ల భూతములు కలుగుతున్నాయి. మేఘమువల్ల అన్నము కలుగుతున్నది. యజ్ఞమువల్ల మేఘము కలుగుతున్నది. యజ్ఞము కర్మవల్ల కలుగుతున్నది. 14

కర్మబ్రహ్మవల్ల కలుగుతుంది. బ్రహ్మ అక్షరసంభవుడు, ఆరీతిగా సర్వగతమైన బ్రహ్మము ఎప్పుడూ యజ్ఞమునందు

ప్రతిష్ఠితము. 15

ఎవడు ఇహలోకములో ఈ రీతిగా ప్రవర్తితమైన చక్రమును అనుసరించి ప్రవర్తించడో అతడు పాపజీవనుడు ఇంద్రియభోగా సక్తుడూ వ్యర్థజీవివి. 16

ఎవడు ఆత్మరతుడూ ఆత్మతృప్తుడూ ఆత్మయందే సంతుష్టి కలిగినవాడూనో వానికి చేయవలసినది లేదు 17

అతనికి ఇహములో కృతమువల్ల కోరేదిలేదూ, అకృతమువల్ల లోపమూలేదు. అతనికి సర్వభూతములందున్నూ దేనికోసమూ ఆశ్రయించవలసినది లేదు. 18

కనుక అసక్తుడవై ఎప్పుడూ చేయదగిన కర్మ చక్కగా చెయ్యి. అసక్తుడై కర్మ ఆచరించేవాడు పరము పొందుతాడు 19

జనకాదులు కర్మవల్లనే సంసిద్ధిని పొందినారు. లోకసంగ్రహము కోసమేనా కర్మచెయ్యవలసే ఉన్నావు. 20

శ్రేష్ఠులైనవాడు ఏది చేస్తాడో ఆయాపనినే ఇతర జనులూ చేస్తారు. అతడు దేనిని ప్రమాణముగా చేస్తాడో లోకము దానినే అనువర్తిస్తున్నది 1

నాకు త్రిలోకాల్లోనూ కర్తవ్యము కొంచెమైనాలేదు నాకు పొందవలసినదీ పొందనిదీలేదు. అయినా కర్మలో వర్తిస్తున్నాను.

నేను జాగరూకుడనై కర్మలో ప్రవర్తించకపోతే మనుష్యులు సర్వశః నా వర్తనాన్నే అనుసరిస్తారు. 23

నేను కర్మచేయకపోతే ఈ లోకప్రజలు భ్రష్టులౌతారు. సంకరానికీ కారణమౌతాను. ఈ ప్రజలను చెడగొట్టినవాడనౌతాను.

అవిద్వాంసులు కర్తయందు సక్తులై ఎలాగ చేస్తారో అలాగే విద్వాంసుడు అసక్తుడై లోకసంగ్రహచికీర్షతో చేయవలెను. 25

కర్మసంగులగు అజ్ఞానులకు విద్వాంసుడు బుద్ధిభేదము కలిగించకూడదు. సర్వకర్మలనూ యుక్తుడై చేస్తూ చేయించవలెను.

ప్రకృతియొక్క గుణములచేత అంతటా చేయబడుతూన్న కర్మలను అహంకార విమూఢాత్ముడు నేను చేస్తున్నాను అని అనుకుంటాడు. 27

గుణకర్మ విభాగముల తత్త్వము తెలిసినవాడు గుణములు వాటి వాటి గుణాలలో వర్తిస్తున్నాయని అనుకుని పూనుకోడు. 28

గుణకర్మల ప్రభావంవల్ల పనులకు పూనుకునే ప్రకృతి గుణసమ్మూఢులను-మందులూ అకృత్స్నవిదులూ అయిన వారిని-కృత్స్నవిదులు చలింపజేయకూడదు. 29

సర్వకర్మలనూ అధ్యాత్మికచిత్తముతో నాయందు విడిచి నిరాశీ నిర్మముడూ అయి సంతాపరహితుడవై యుద్ధము చేయుము.

ఏ మానవులు ఈనా మతమును శ్రద్ధావంతులూ అనసూయులూ అయి నిత్యమూ అనుసరిస్తున్నారో వారుకూడా కర్మలనుండి విముక్తులౌతున్నారు. 31

ఎవరు (ఈ) నా మతమును ద్వేషించి అనుసరించరో వారిని ఆలోచనలేని వారుగనూ సర్వజ్ఞానమూఢులుగానూ నష్టులుగనూ తెలుసుకో. 32

జ్ఞానవంతుడైనా తన ప్రకృతికి అనుగుణముగనే ప్రవర్తిస్తున్నాడు. భూతములు ప్రకృతినే అనుసరిస్తాయి.

ఇంద్రియములకు ఇంద్రియార్థములయందు రాగద్వేషములు ఏర్పడి ఉన్నాయి. వాటికి వశము కాగూడదు–అవి శత్రువులు గదా ?

చక్కగా అనుష్ఠింపబడిన పరధర్మముకంటె విగుణమైననూ తన ధర్మమే శ్రేష్ఠమైనది. స్వధర్మములోనిధనమైనా శ్రేయమే పరధర్మము భయావహము. 35

'అయితే పురుషుడు దేని చేత ప్రయుక్తుడై తాను కోరనప్పటికీ బలాత్కారంగా నియోజితునివలె పాపము చేస్తున్నాడు ?"

'ఇది కామము, క్రోధము, రజోగుణ సముద్భవము. మహాశనము, మహాపాప కారణమూ. దీనిని శత్రువునుగా తెలుసుకో 37

అగ్ని పొగ చేతనూ, అద్దము మలము చేతనూ కప్పబడి నట్లుగానూ మావిచేత గర్భము వలెనూ ఇది కామము చేత కప్పబడి ఉన్నది.

నిండింపరానిదీ అగ్ని వంటిదీ జ్ఞానికినిత్యవైరీ అయిన కామము చేత జ్ఞానము కప్పబడినది. 39

ఇంద్రియములు మనస్సు బుద్ధీ దీనికి అధిష్ఠానములని అంటారు. ఇది వీని చేత జ్ఞానమును కప్పిదేహిని మోహపెట్టుచున్నవి. 40

కనుక నీవు మొదట ఇంద్రియములను విగ్రహించి, జ్ఞానవిజ్ఞాన నాశనమూ పాప్మానమూ అయిన దీనిని విడువుము. 41

ఇంద్రియాలు గొప్పవి. ఇంద్రియాల కంటే మనస్సు, దాని కంటె బుద్ధి. గొప్పవి. బుద్ధి కంటె గొప్పది అది.

ఈ రీతిగా బుద్ధి కంటె పరమును తెలుసుకొని బుద్ధిచే మనస్సును అరి కట్టి దురాపదమైన కామ శత్రువును అరికట్టుము.

ఇది కర్మయోగము.

4వ అధ్యాయము

జ్ఞానయోగము

అవ్యయమైన ఈ యోగము నేను వివస్వతునికి చెప్పితిని. వివస్వాన్ మనువునకు చెప్పెను. మనువు ఇక్ష్వాకునికి చెప్పెను.

ఇలాగ పరంపరా ప్రాప్తము దీనిని రాజర్షులు తెలుసుకొన్నారు చిరకాలమైనందున ఈ యోగము ఈ లోకములో నష్టమైనది.

నీవు భక్తుడవూ నాకు సఖుడవూ కనక ఉత్తమమూ రహస్యమూ అయిన ఈ యోగము నీకు చెప్పబడినది. 3

"నీ జన్మతరువాతిదీ వివస్వతునిది పూర్వపుజన్మనూ. మొదట నీవు చెప్పితివని ఎట్లు తెలుసు కొందును ?' 4

'నాకును నీకును అనేక జన్మలు గడచి పోయినవి. వాటిని సర్వములనూ నేనెరుగుదును. నీవు ఎరుగవు. 5

అజుడనై నా అవ్యయాత్ముడినైనా భూతములకు ఈశ్వరుడనైనా. నా ప్రకృతిని అధిష్ఠించి నా మాయవల్ల పుట్టుతున్నాను 6

ఎప్పుడెప్పుడు ధర్మమునకు హానీ అధర్మానికి అభ్యుత్థానమూ కలుగునో అప్పుడు నన్ను నేను సృష్టించు కొంటున్నాను. 7

సాధువులను సంరక్షించు కొరకును దుష్కృతుల వినాశము కొరకు ధర్మ సంస్థాపనార్థమును యుగయుగమునా పుట్టుచున్నాను. 8

ఎవడు ఈ రీతిగా నా దివ్య జన్మమును కర్మను తత్త్వరీత్యా

తెలుసుకుంటాడో అతడు శరీరము విడిచి మళ్లీ జన్మ పొందడు, నన్నే పొందుతాడు. 9

వీతరాగ భయ క్రోధులూ మన్మయులూ నన్నాశ్రయించిన వారూ జ్ఞానతపస్సుచేత (పవిత్రులై నాభావము ను పొందిరి). 10

ఎవరు ఏ రీతిగా నన్ను ఆశ్రయిస్తున్నారో వారిని అలాగే నేను అనుగ్రహిస్తున్నాను. మనుష్యులు సర్వశః నా మార్గమనే అనుసరిస్తున్నారు. 11

కర్మ సిద్ధి కోరినవారు ఈ లోకములో దేవతలను ఆరాధిస్తున్నారు. ఏమంటే కర్మవలనిఫల ప్రాప్తి మనుష్య లోకంలో శీఘ్రము. 12

గుణ కర్మ విభాగరీత్యా చాతుర్వర్ణములు నా చేత సృష్టించబడినవి. దానికి కర్తనైనను నన్ను అకర్తగను నాశములేవి వానిగను తెలుసుకో. 13

నన్ను కర్మలు అంటవు. నాకు కర్మఫలము నందు కోరిక లేదు. ఇలాగ నన్ను ఎవడు తెలుసు కుంటాడో అతడు కర్మల వల్ల బంధించబడడు. 14

ఇలాగ తెలుసుకునే పూర్వులైన ముముక్షువుల చేతకూడా కర్మ చేయబడినది. కనుక నీవు పూర్వుల చేతా పూర్వతరముగానూ చేయబడిన కర్మనే చేయుము. 15

కర్మ ఏది ? అకర్మ ఏది ? అని కవులూ మోహము చెందుతారు. దేనిని తెలుసుకొని అశుభముల నుండి విడిపడుతావో ఆ కర్మ నీకు చెపుతాను. 16

కర్మ తెలుసుకోవలసినది. వికర్మ తెలుసుకోవలసినదే అకర్మ

కూడా తెలుసుకోవలసినదే. కర్మ సంగతి లోతైనది. 17

కర్మలో అకర్మనూ అకర్మలో కర్మనూ ఎవడు చూచునో
అతడు మనుష్యులలో బుద్ధిమంతుడూ యుక్తుడూ సర్వకర్మలూ చేసిన
వాడూనూ. 18

ఎవని సర్వసమారంభాలూ కామ సంకల్ప వర్జితాలో జ్ఞానాగ్ని
దగ్ధ కర్మణ్ణి అతనిని పండితుడని బుధులు చెప్తారు. 19

కర్మ ఫలము నందు సంగమును విడిచి నిత్యతృప్తుడూ నిరా
శ్రయుడూ కర్మలో ప్రవర్తించినా అతడు ఏమీ చెయ్యడమే లేదు. 20

ఆశలులేని వాడూ నియత చిత్తుడూ సర్వపరిగ్రహములూ **విడిచిన**
వాడూ శరీర మాత్రం చేత కర్మ చేసినా కిల్బిషము పొందడు. 21

యదృచ్ఛాలాభసంతుష్టుడూ దంద్వాతీతుడూ విమత్సరుడూ సిద్ధి
అసిద్ధుల యందు సమబుద్ధి కలవాడూ కర్మచేసినా బంధింపబడడు. 22

సంగము లేని వాడూ ముక్తుడూ జ్ఞానము నందు మనసు గలవాడూ
యజ్ఞము కోసము చేసిన కర్మ పూర్తిగా విలీనమై పోతున్నది. 23

బ్రహ్మహవిస్సు. బ్రహ్మాగ్నిలో బ్రహ్మణా హుతమ్ బ్రహ్మయే
పొందదగిన దీని బ్రహ్మ కర్మ సమాధి బ్రహ్మార్పణమ్. 14

కొందరు యోగులు దైవయజ్ఞమునే ఉపాస్తుసిన్నారు. మరి కొం
దరు యజ్ఞముగానే యజ్ఞమును బ్రహ్మాగ్నిలో హోమము చేస్తున్నారు. 25

అన్యులు శ్రోత్రాది ఇంద్రియములను నిగ్రహమనే అగ్నిలో
హోమము చేస్తున్నారు. కొందరు శబ్దాది విషయములను ఇంద్రియా
గ్నిలో హోమము చేయుచున్నారు. 26

మరి కొందరు సర్వ ఇంద్రియ కర్మలనూ ప్రాణ కర్మలనూ

జ్ఞాన దీపితమైన ఆత్మ సంయమ యోగాగ్నిలో హోమము. 27

కొందరు కొందరు ద్రవ్యయజ్ఞము, తపోయజ్ఞము, యోగ యజ్ఞము స్వాధ్యాయ యజ్ఞము జ్ఞానయజ్ఞము ప్రయత్నముతో సంశిత వ్రతులై చేయుచున్నారు. 28

అపానము నందు ప్రాణవాయువును, ప్రాణమందు అపానమును హోమం చేస్తున్నారూ ప్రాణాపాన గతి నిరోధించి ప్రాణాయామ పరాయణులు. 29

కొందరు నియతాహారులై ప్రాణములను ప్రాణములందే హోమము చేస్తున్నారు. వీరంతా యజ్ఞము నెరిగిన వారూ యజ్ఞక్షపిత కల్మషులూను. 30

యజ్ఞశిష్టామృతము భుజించువారు సనాతనుడైన బ్రహ్మను పొందుతున్నారు. యజ్ఞము చేయని వానికి ఈ లోకము లేదు. ఇంకొకటి ఎలాగ వుంటుంది ? 31

ఈ ప్రకారముగా బహువిధయజ్ఞాలు వివరముగా బ్రాహ్మణ ముఖంగా చెప్పబడ్డాయి. వాటినన్నిటినీ కర్మలతో చేరినవిగానే తెలుసుకో. ఇట్లు తెలుసుకుని విముక్తుడవౌతావు 32

ద్రవ్యయజ్ఞముకంటె జ్ఞానయజ్ఞము శ్రేయము. కర్మఅంతా జ్ఞానములో పరిసమాప్తి పొందుతుంది. 33

దానిని సాష్టాంగ నమస్కారముచేతనూ పరిప్రశ్నచేతనూ సేవ వల్లనూ తెలుసుకో. తత్త్వదర్శినులు జ్ఞానులు నీకు ఉపదేశిస్తారు. 34

దేనిని తెలుసుకుని మళ్లీ ఇలాటి మోహము పొందవో, దేన అశేష భూతములను ఆత్మయందును అలాగే నా యందును చూడగలవో అది తెలుసుకో. 35

అందరు పాపులకంటే పాపము చేసినవాడవైనా సర్వపాపమునూ జ్ఞానమనే తెప్పతోనే చక్కగా దాటగలవు. 36

బాగా ప్రజ్వలింపజేయబడిన అగ్నికట్టెలను ఏ ప్రకారముగా భస్మము చేస్తుందో అలాగే జ్ఞానాగ్ని సర్వకర్మలను భస్మము చేసేస్తుంది.

జ్ఞానమువంటిది పవిత్రమైనది లేనేలేదు. దానిని యోగసంసిద్ధుడు కాలక్రమమున ఆత్మయందు పొందుతున్నాడు. 38

శ్రద్ధావంతుడూ తత్పరుడూ ఇంద్రియాలను సంయమించినవాడూ జ్ఞానము పొందుచున్నాడు. జ్ఞానముపొంది పరమశాంతిని శీఘ్రముగా పొందుతున్నాడు. 39

అజ్ఞుడు అశ్రద్ధపరుడూ సంశయాత్ముడూ నశించిపోతాడు. సంశయాత్మునకు ఈ లోకమూలేదు పరలోకసుఖమూలేదు. 40

యోగముతో కర్మలు సన్యసించినవాడూ జ్ఞానచ్ఛిన్న సంశయుడూ ఆత్మవంతుడూ అయినవానిని కర్మములు బంధించవు. 41

అందువల్ల అజ్ఞానసంభూతమై నీ హృదయములో ఉన్న ఈ సంశయమును జ్ఞానఖడ్గముతో ఛేదించి యోగమును ఆచరింపుము లెమ్ము. 42

-: o :-

5వ అధ్యాయము

కర్మ సన్న్యాస యోగము

"కృష్ణా! కర్మల సన్యాసమునూ మళ్ళీ యోగమును ప్రశంసిస్తున్నావు రెండింటిలో ఏది శ్రేయమో చక్కగా నిశ్చయించిన దానిని ఒక్క దానిని నాకు చెప్పుము." 1

సన్న్యాసమూ కర్మయోగమూ రెండూ నిశ్శ్రేయసకరములే. ఆ రెండింటిలోనూ కర్మ సన్యాసముకంటె కర్మయోగము శ్రేష్ఠము. 2

ఎవడు ద్వేషించడూ కాంక్షించడూనో వాడు నిత్యసన్యాసి. ఏమంటే నిర్ద్వంద్వుడు సుఖంగా బంధమునుండి విడవబడతాడు. 3

సాంఖ్యయోగము గొప్పదని, బాలురుదబడబలాడతారు. పండితులనరు. రెండింటిలో ఒకదానినైననూ చక్కగా అచరించేవాడు ఫలము పొందుతాడు. 4

ఏది సాంఖ్యమువల్ల ప్రాప్తిస్తుందో అది యోగమువల్లనైనా పొందబడుతుంది. సాంఖ్యమూ యోగమూ ఒకటేనని చూచేవాడే (నిజము) చూచినవాడు. 5

సన్యాసము అయితే యోగము లేకుండ పొందుట దుఃఖము. యోగయుక్తుడైన ముని శీఘ్రముగా బ్రహ్మను పొందుతున్నాడు.

యోగయుక్తుడు విశుద్ధాత్ముడు విజితాత్ముడు జితేంద్రియుడు సర్వభూతాత్మ భూతాత్ముడు కర్మచేసినా అంటబడడు.

తత్త్వవిదుడైన యుక్తుడు ఏ కొంచమైనా నేను చేయడము లేదనే అనుకుంటాడు,చూస్తున్నా వింటున్నాముట్టుకుంటున్నా వాసన చూస్తున్నా తింటున్నా నడుస్తున్నా నిద్రిస్తున్నా శ్వాసిస్తూన్నా మాట్లాడుతూన్నా వదిలేస్తున్నా పుచ్చుకుంటున్నా రెప్పలుకొట్టుతూన్నా ఇంద్రియాలు ఇంద్రియార్థములలో వర్తిస్తున్నాయని నిశ్చయించుకునీ. 8,9

ఎవడు కర్మలను బ్రహ్మయందు ఉంచి సంగము విడిచి చేస్తున్నాడో అతడు నీటిచే తామరాకువలె పాపముచేత అంటబడడు. 10

యోగులు ఆత్మశుద్ధికొరకు సంగము విడిచి కాయేన మనసాబుద్ధ్యా పట్టి ఇంద్రియాలతోనూ కర్మచేస్తున్నారు. 11

యుక్తుడు కర్మఫలం విడిచి నిష్ఠవల్ల లభించిన శాంతిని పొందుతున్నాడు. అయుక్తుడు కామము కారణముగా ఫలమందు సక్తుడై బంధితుడౌతున్నాడు.

ఇంద్రియాలను వశము చేసుకున్న దేహి సర్వకర్మలనూ మనసా సన్యసించి, నవద్వార పురములో ఏమీ చేయనివాడూ చేయించనివాడూ అయి సుఖంగా ఉంటాడు 13

ప్రభువు కర్తృత్వమూ కర్మలూ లోకులకు సృజించడు. కర్మ ఫలసంయోగమూ సృజించడూ. స్వభావము ప్రవర్తిస్తున్నది. 14

ఎవని పాపమూ సుకృతమూ విభుడు స్వీకరించడు. అజ్ఞానము చేత జ్ఞానము కప్పబడి ఉన్నది. కనుక జంతువులు మోహపడుచున్నారు. 15

ఎవరి అజ్ఞానము జ్ఞానముచేత నాశనము చేయబడినదో వారి జ్ఞానము ఆదిత్యునివలె తత్పరమును ప్రకాశిస్తుంది. 16

తద్బుద్ధులు తదాత్ములు తన్నిష్ఠులు తత్పరాయణులు జ్ఞాన నిర్ధూత

కల్మషులై పునరావృత్తి లేని స్థితికి చేరతారు. 17

విద్యావినయసంపన్నుడగు బ్రాహ్మణుడియందు: ఆవు ఏనుగు కుక్క శ్వపచులయందు పండితులు సమదర్శినులు, 18

ఎవరి మనస్సు సమభావమందు స్థిరముగా ఉంటున్నదో వారిచేత ఇహమందే సర్గము జయించబడినది. బ్రహ్మనిర్దోషం సమమూను. వారు బ్రహ్మణి ఉన్నవారు. 19

ప్రియము ప్రాప్తిస్తే ఎగిరి సంతోషించరూ అప్రియము ప్రాప్తిస్తే ఉద్విగ్నులుకారు బ్రహ్మవిత్ బ్రహ్మణిస్థిత:, స్థిరబుద్ధి, అసమ్మూఢుడూను. 20

బాహ్యస్పర్శల యందసక్తుడు ఆత్మయందు ఏ సుఖముకలదో దానిని పొందుతాడు. అతడు బ్రహ్మయోగయుక్తాత్ముడు, నాశరహితమైన స్థితి పొందుతున్నాడు.

సంస్పర్శవల్ల కలిగే భోగాలు ఏవి ఉన్నవో అవి దు:ఖకారణములే అవుతున్నాయి. అవి అద్యంతవంతములు. కనుక బుధుడైనవాడు వాటియందు రమింపడు. 22

ఎవడు శరీరము విడుచుటకు ముందే ఇచ్చటనే కామక్రోధోద్భవ వేగాన్ని సహించ సమర్థుడవుతున్నాడో ఆ మనుష్యుడు యోగిసుఖీసి. 23

ఎవడు అన్తస్సుఖీ అన్తరారాముడూ అన్తర్జ్యోతి అవుతాడో ఆయోగి బ్రహ్మనిర్వాణము పొంది బ్రహ్మభూతుడౌతాడు. 24

క్షీణ కల్మషులూ సంశయచ్ఛిన్నులూ నియతాత్ములూ సర్వభూతహితులూ ఋషులు బ్రహ్మనిర్వాణముమ పొందుదురు: 25

కామక్రోధ వియుక్తులూ యతచేతసులూ ఆత్మనెరిగినవారూ

యతులకు బ్రహ్మనిర్వాణము అంతటా వర్తిస్తుంది. 26

బాహ్యస్పర్శలను బయటనే నిలిపి కళ్లను భ్రూమధ్యమందే నిలిపి ముక్కులో చరించే ప్రాణాపాన వాయువులను సమముచేసి ఇంద్రియ మనోబుద్ధులను స్వాధీనము చేసుకొని ఇచ్ఛాభయక్రోధములు పోయిన వాడై మోక్షపరాయణుడైన మునిసదాముక్తుడే. 27

యజ్ఞ తపస్సులకు భోక్తగానూ సర్వలోక మహేశ్వరునిగానూ సర్వభూత సుహృదుడూగా నన్నెఱిగి శాంతి పొందుతున్నాడు. 28

-:o:-

6వ అధ్యాయము

ఆత్మ సంయమయోగము

కర్మఫలము నాశ్రయించక ఎవడు చేయవలసిన కర్మను చేస్తున్నాడో అతడు సన్యాసీయోగిని అతడు అగ్నిహోత్రము వదలినవాడూ అక్రియుడూ కాడు. 1

దేనిని సన్న్యాసము అని అంటారో అది యోగము అని తెలుసుకో. సంకల్పము వదలనివాడు ఎవడూ యోగికాడు. 2

ఆరురుక్షుడైన మునికి కర్మకారణము. యోగారూఢునికే శమము (మోక్ష) కారణము అంటారు. 3

ఎప్పుడు ఇంద్రియార్థములయందున్నూ కర్మలయందూ ఉద్యుక్తుడు కాడో అప్పుడు సర్వసంకల్ప సన్న్యాసీయోగారూఢుడూ అని అంటారు.

తనచేత తానుద్ధరించుకోవాలి, తన్ను దింపేసుకోకూడదు. తనకు తానే బంధువూ తనకు తానే శత్రువూను. 5

ఎవనిచేత తన ఆత్మవల్ల మనసు జయించబడినదో అది తనకు బంధువు. జయింపబడని మనస్సు శత్రువువలె శత్రుత్వమందే వర్తించును. 6

జితాత్ముడు ప్రశాంతుడు అయిన వానికి శీతోష్ణసుఖదుఃఖములందూ మానావమానములందూ పరమాత్మ కూడియే ఉండును. 7

జ్ఞాన విజ్ఞాన తృప్తాత్ముడూ కూటస్థుడూ విజితేంద్రియుడూ యోగి, సమలోష్టాశ్మకాంచనుడు, యుక్తుడని చెప్పబడును. 8

సుహృన్మిత్రులు అరి ఉదాసీన మధ్యస్థద్వేష్యబంధు సాధుపాపి జనులందు సమబుద్ధిగలవాడు శ్రేష్ఠుడు. 9

యోగి రహస్యస్థలమున ఏకాకి యతచిత్తాత్ముడూ నిరాశీః అపరిగ్రహుడూ ఎప్పుడూ ఆత్మస్థుడై ఉండవలెను. 10

శుచియైనచోట ఎక్కువ ఎత్తుగాకాక పల్లముగాకాక, దర్భాసనముమీద చర్మమూ దానిపైన వస్త్రము కలిగి స్థిరమైన ఆసనము వేసుకొని ఆ ఆసనముమీద కూర్చొని మనస్సు నేకాగ్రముచేసి చిత్త ఇంద్రియక్రియలను నియమించి ఆత్మశుద్ధి కొరకు యోగము అభ్యసించవలెను. 11,12

శరీరము తల కంఠము సమముగా కదలకుండా నిలిపి, స్థిరముగా ఉండి, దిక్కులు చూడక తన ముక్కుకొనను చూస్తూ ప్రశాంత మనస్కుడూ నిర్భయుడూ బ్రహ్మచారివ్రతుడూ అయి మనస్సును నిగ్రహించి నాయందు చిత్తము గలవాడూ నేనే పరముడని ధ్యానించేవాడూ యుక్తుడూ కావాలి. 13,14

యోగి ఎప్పుడూ ఈ రీతిగా మనస్సును ఆత్మయందు నిలిపి నా సంస్థయును పరమనిర్వాణమునూ అగు శాంతిని పొందుచున్నాడు. 15

యోగము ఎక్కువ తినేవానికి కలగదు. అసలు తిననివానికి కలగదు. ఎక్కువ స్వప్నశీలికి కలుగదు, ఎక్కువగా మేలుకొనువానికి కలుగదు. 16

యుక్తాహారవిహారుడు, పనులలో యుక్తప్రవర్తనకలవాడు, యుక్తనిద్ర జాగ్రతలు కలవాడు అయినవాడికి యోగము దుఃఖము

పోగొట్టేది అవుతుంది. 17

ఎప్పుడు చిత్తము వినియతమై ఆత్మయందే నిలుస్తుందో, సర్వ కామములనుండి విస్పృహుడౌతాడో అప్పుడు యుక్తుడని చెప్పబడ తాడు. 18

గాలి వీవని చోటనున్న దీపము ఏ ప్రకారముగా కదలకుండా ఉండునో అది ఆత్మలోయోగము అభ్యసిస్తున్నయోగి నియత మన స్సుకు పోలిక. 19

యోగసేవలో విగ్రహించబడిన మనస్సు ఎక్కడ పరమశాంతిని పొందుతుందో ఎక్కడ మనస్సుతో ఆత్మను చూస్తూ సంతుష్టిని పొందునో ఎక్కడ బుద్ధిగ్రాహ్యమూ ఆత్యంతికమూ అయిన సుఖమును తెలుసుకుంటున్నాడో, తత్త్వతః ఎక్కడ చలించడో దేనిని పొంది ఇతరమైన లాభము అంతకంటె ఎక్కువ తలచడో దేనియందుండి గొప్పదుఃఖముచేతనైన చలింపజేయబడడో దానిని యోగమనే పేరుగల దానినిగా తెలుసుకోవలెను. ఆయోగము కలతబడని మనస్సుచే పట్టు దలతో పొందదగినది. 20_23

సంకల్ప ప్రభావమైన కోరికలన్నింటిని పూర్తిగా విడిచిపెట్టి మనస్సుచేతనే ఇంద్రియగ్రామమును అన్నివైపులనుంచీ వియమించి, ధైర్యముపొందిన బుద్ధిచేత మెల్లమెల్లగా ఉపరతిని పొందవలెను. మనస్సు ఆత్మయందే లగ్నముచేసి వేరేమీ తలవరాదు. 24_25

చంచలమూ అస్థిరమూ అయిన మనస్సు ఎక్కడెక్కడకు చరి స్తుందో అక్కడక్కడనుండి దానిని వియమించి ఆత్మవశము పొందిం చాలి. 26

ప్రశాంత మనస్కుడు, రజోగుణశాంతుడు బ్రహ్మభూతుడు

అకల్మషుడు అయిన యోగి. ఉత్తమమైన సుఖము పొందునుగదా? 27

ఈ ప్రకారము మనస్సును నిలుపుతూ విగతకల్మషుడగు యోగి సుఖంగా బ్రహ్మ సంస్పర్శమూ, అత్యంతసుఖము పొందును. 28

యోగయుక్తాత్ముడు సర్వత్రా సమదర్శనుడై తాను సర్వభూతము లందునూ సర్వభూతాలూ తనయందున్నవిగానూ చూస్తాడు.★1 29.

ఎవడు సర్వత్ర నన్ను చూస్తాడో సర్వభూతములనూ నాయందు చూస్తున్నాడో అతనికి నేను కనబడకపోను, అతడూ నాకు కనబడక పోడు. 30

సర్వభూతములందూ ఉన్న నన్ను ఎవడు ఏకత్వమ్ తెలిసి భజిస్తాడో ఆయోగి ఏరీతిగా వర్తించేవాడైనా నాయందే ఉన్నవాడౌతున్నాడు. 31

సర్వత్రా సుఖముగాని దుఃఖముగాని తనతో పోల్చుకుంటూ సమంగా ఎవడు చూస్తున్నాడో ఆయోగి శ్రేష్ఠుడని మతము. 32

"నీవు చెప్పే ఈ సామ్యయోగముయొక్క స్థిరస్థితిని చంచలత్వముచేత నేను చూడలేకున్నాను. 33

కృష్ణా. మనస్సు చంచలమూ క్షోభపెట్టేటీను,బలమైనటీ దృఢమూ గాలివలె చాలా దుష్కరము అనుకుంటున్నాను." 34

''మనస్సు దుర్నిగ్రహమూ, చలమూ నిజమే, అభ్యాసముచేతను వైరాగ్యముచేతనూ పట్టుబడుతున్నది★2. 35

అసంయతాత్మునికి యోగము పొందడము కష్టముఅని నా అభి

---

1. చూ. ఈశావాస్యము

2. చూ. పతంజలి అభ్యాస వైరాగ్యాభ్యాం తన్నిరోధః

ప్రాయము. వశ్యమనస్కుడికైతే ఉపాయముచేత పొందడానికి వీలైనది. 36

"శ్రద్ధతో కూడినవాడైనా నిగ్రహశక్తి లేకపోవడముచేత యోగమునుంచి చలించిన మనస్సుగలవాడు యోగసంసిద్ధిని పొందక ఏ గతివైపు పోతాడు ? 37

బ్రహ్మమార్గములో ప్రతిష్ఠ కానివాడు మూఢుడు ఉభయభ్రష్టుడై చెడిపోడూ చెదిరిన మేఘములాగ ? 38

ఈ సంశయము నువ్వే తీర్చాలి. 39

వాడికి ఇహములోగాని అముత్రమందుగాని వినాశములేదు.మంచి పని చేసేవాడు ఎవడూ దుర్గతికి పోడుగదా ? 40

యోగభ్రష్టుడు పుణ్యముచేసినవారి లోకాలుపొంది అనేక సంవత్సరాలు అక్కడ నివసించి శుచులైన శ్రీమతుల గృహమునందు పుట్టుతున్నాడు. 41

కాదా, ధీమంతులైన యోగుల కులమునందే పుట్టుతున్నాడు. ఈ రకపు జన్మ ఉన్నదే అది లోకంలో దుర్లభతరము. 42

ఆ కులంలో పూర్వదేహసంబంధమైన ఆ బుద్ధి సంయోగమును పొందుతాడు. దానివల్ల మళ్లీ సంసిద్ధికి కూడా యత్నము చేస్తాడు. 43

అతడు అవశుడైనా ఆ పూర్వాభ్యాసమువల్లనే ఈడవబడతాడు గదా ? యోగము తెలుసుకుందాము అనుకున్నా శబ్ద బ్రహ్మను అతిక్రమించేస్తాడు. 44

ప్రయత్నములో యత్నించేవాడో పాపాలు పోగొట్టుకుని అనేక జన్మ సంసిద్ధుడై తర్వాత పరాంగతిని పొందుతున్నాడు. 45

యోగి తపస్వులకంటె అధికుడు. జ్ఞానులకంటే అధికుడని తలపబడుతున్నాడు. కర్మిష్ఠులకంటే అధికుడు. కనక యోగివి కమ్ము. 46

యోగులందరిలోనూ ఎవడు నాయందు విలిపిన అంతరాత్మతో శ్రద్ధావంతుడై నన్ను భజిస్తాడో అతడు యుక్తతముడని నా మతము. 47

-: o :-

7వ అధ్యాయము

విజ్ఞానయోగము

నా యందాసక్తిగల మనస్సుగలవాడవూ నేనే ఆశ్రయముగా గలవాడవూ యోగముచేస్తూ నన్ను సంశయములేకుండా సమగ్రంగా ఏ విధంగా తెలుసుకోగలవో దానిని విను. 1

దేనిని తెలుసుకొన్నపిమ్మట ఇహములో మళ్ళీ తెలుసుకోదగినది మరియొకటి మిగిలి ఉండదో అలాటి ఈ సవిజ్ఞాన జ్ఞానమును పూర్తిగా నీకు చెప్తాను. 2

మనుష్యులలో వేలల్లో ఒకడు సిద్ధికోసము యత్నిస్తాడు, అలాగ యత్నించుచున్న సిద్ధులలోనైనా ఒకానొకనాడు నన్ను తత్త్వతః తెలుసుకుంటాడు. 3

భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము మనస్సు బుద్ధి అహంకారము అని నా యీ ప్రకృతి ఎనిమిది విధాలుగా భిన్నము. 4

ఈ ప్రకృతి అపరా ప్రకృతి. దీనికంటె వేరైనదీ, ఈజగత్తును ధరించేదీ, జీవభూతమైన నా పరాప్రకృతి పరమము. 5

సర్వభూతములూ ఇవేకారణముగా కలిగినవి అని తెలుసుకో నేను సర్వ ప్రపంచమునకూ ఉత్పత్తికీ ప్రలయానికీ (కారణము.) 6

నాకు వేరై ఎక్కువైనది అన్యమేమీ లేదు. సూత్రములో మణి
గణమువలె నాయందు ఈ సర్వమూ నేయబడినది. 7

నేను నీటిలో రుచిని. చంద్ర సూర్యులలో ప్రభ, సర్వవేదముల
యందూ ప్రణవమూ ఆకాశమందు శబ్దమూ మనుష్యులలో పరాక్రమమూ
అయివున్నాను. 8

పృథీవిలో పుణ్యగంధమును, అగ్నియందు తేజమును. సర్వ
భూతములయందూ జీవనమును తపస్వుల తపస్సును. 9

నన్ను సర్వభూతముల సనాతనమైన బీజముగా తెలుసుకో బుద్ధి
మంతుల బుద్ధీ తేజస్వుల తేజస్సును అయి ఉన్నాను. 10

బలవంతుల కామరాగ వివర్జితమైన బలమును నేను, భూతముల
ధర్మావిరుద్ధ కామమును నేను. 11

సత్త్వ రాజస తామసభావాలు నావల్లనే కలిగినట్టివి. కాని వాటి
యందు (ఏ వొక్కదానిలోనూ) నేను (ప్రత్యేకముగా) లేను. అవన్నీ
నాయందున్నవి. 12

ఈ త్రిగుణమయ భావములతో ఈ సర్వజగత్తూ మోహితమై
వీటికంటె పరమూ అవ్యయమూ అయిన నన్ను గుర్తించకున్నది. 13

ఏమంటే దైవసంబంధమూ (దివ్యమూ) గుణమయమూ అయిన
నా మాయ దాటడానికి కష్టమైనది. నన్నే ఎవరు శరణు పొందుతారో
వారు ఈ మాయను దాటుతారు. 14

దుష్కృతులూ మూఢులూ నరాధములు అసుర భావాశ్రయులూ
మాయ అపహృతజ్ఞానులూ నన్ను ఆశ్రయించుటలేదు. 15

సుకృతులైన జనులు చతుర్విధములుగా నన్ను భజిస్తున్నారు. ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి జ్ఞానీని. 16

వారిలో నిత్యయుక్తుడు ఏకభక్తిగల జ్ఞాని శ్రేష్ఠుడు. జ్ఞానికి నేను ఎక్కువ ప్రియుడను. అతడును నాకు ప్రియుడు. 17

వీరందరూ ఉదారులే, జ్ఞానిమట్టుకు నేనే అని నామతము. అతడు యుక్తాత్ముడై నన్నే సర్వోత్తమమైన గతిగా నమ్మి ఉన్నాడు. 18

అనేకజన్మల చివర జ్ఞానవంతుడు వాసుదేవుడే సర్వమూ అని నన్ను శరణుపొందుతున్నాడు. అట్టి మహాత్ముడు దుర్లభుడు. 19

తమతమ ప్రకృతిచేత నియతులైన జనులు ఆయా కోరికలచేత జ్ఞానాపహృతులై ఆయా నియమాలను అవలంబించి అన్యదేవతలను శరణు పొందుతున్నారు. 20

ఏయే భక్తుడు ఏయే రూపమును శ్రద్ధతో పూజించకోరుచున్నాడో వాడికి వాడికి ఆ శ్రద్ధనే స్థిరము చేస్తున్నాను. 21

అతడు ఆ శ్రద్ధతో కూడి ఆ దేవత ఆరాధనను చేస్తున్నాడు. నా చేతనే విధింపబడిన ఆ కోరికలనే ఆ దేవతవల్ల పొందుతున్నాడు. 22

అల్ప మేధస్కుల ఆ ఫలము అంతము గలదిగానే అవుతున్నది. దేవతలను భజించేవారు దేవతలను పొందుతున్నారు. నా భక్తులు నన్నే పొందుతున్నారు. 23

అవ్యయమూ సర్వోత్తమమూ పరమూ అయిన నా భావమును తెలియని అబుద్ధులు అవ్యక్తుడనైన నన్ను వ్యక్తిని పొందిన వానినిగా తలుస్తున్నారు. 24

యోగమాయా సమావృతుడను నేను. అందరికి కనిపించేవాడను గాను మూఢులు వీరు లోకులు నన్ను పుట్టనివానినిగాను అవ్యయునిగానూ ఎరగరు. 25

నేను గడచిపోయినా ఉన్నా రాబోయే ప్రాణులను ఎరుగుదును. నన్నో ఎవరూ ఎఱుగరు. 26

ఇచ్ఛా ద్వేషములవల్ల పుట్టిన దంద్వమోహముచే సర్వభూతములు సర్గమందు సమ్మోహితము లౌతున్నవి. 27

పుణ్యకర్ములు జనులు పాపము అంతమైపోయినవారు ద్వంద్వ మోహ నిర్ముక్తులు దృఢవ్రతులై నన్ను భజిస్తున్నారు. 28

ఎవరు జరామరణములు పోగొట్టుకోడానికి నన్ను ఆశ్రయించి యత్నిస్తున్నారో వారు సర్వ ఆధ్యాత్మమూ అఖిలకర్మమున్నూ ఆ బ్రహ్మ అని తెలుసుకుంటారు. 29

అధి భూత అధిదైవ అధియజ్ఞములతో కూడినవానిగా నన్ను తెలుసుకునేవారు ప్రయాణకాలమందున్నూ యుక్తమనస్కులై నన్ను తెలుసుకుంటారు. 30

—:o:—

8వ అధ్యాయము

అక్షర పరబ్రహ్మ యోగము

బ్రహ్మ ఎవరు ? అధ్యాత్మమేమిటి ? కర్మ ఏమిటి ? అధిభూతము అధిదైవము అంటే ఏమిటి ? అధియజ్ఞమేమిటి? ఈదేహములో ఈతనిని ఎలాగ తెలుసుకోడము ? ప్రయాణకాలమందూ నియతాత్ములకు నీవు ఎలాగ తెలియబడతావు ? 1, 2

సర్వోత్తమమైనదీ నాశరహితమైనదీ బ్రహ్మము, స్వభావము అధ్యాత్మము, భూతభావోద్భవకర విసర్గము కర్మ అనేపేరుగలది. 3

క్షర పదార్థము అధిభూతము, పురుషుడే అధిదైవతము. ఈదేహమందు నేనే అధియజ్ఞుడను. 4

అంతకాలమునందు నన్నే స్మరిస్తూ కళేబరము విడిచివెళ్ళేవాడు నా భావము పొందుతున్నాడు. ఈ విషయములో సందేహములేదు. 5

ఏయే భావమును తలుస్తూ కళేబరము విడుస్తాదో వాడు ఎప్పుడూ ఆ భావ భావితుడై ఆయా భావమే పొందును. 6

కనుక సర్వ కాలములందూ నన్ను స్మరించుకో. యుద్ధము లోనూను. నాయందర్పించిన మనోబుద్ధితో నన్నే పొందగలవు. 7

అభ్యాసయోగముతోకూడి అన్య.గామి కాని చిత్తముతో పరమము దివ్యమూ అయిన పురుషుని స్మరిస్తూ బ్రహ్మమును పొందుతాడు. 8

కవీ పురాతనుడూ అనుశాసించేవాడూ అణువుకన్న సూక్ష్మమైన వాడు సర్వధాతారం, అచింత్యరూపము ఆదిత్యవర్ణం తమస్సుకు అవల ఉండేవాడు అయిన పురుషుని, 9

ప్రయాణకాలమున భక్తితో కూడుకొనినవాడై యోగబలముతో ప్రాణమును కనుబొమల మధ్య చక్కగా నిలిపి అచలమనసుతో నిరంతరాయముగా చింతించునో అతడు ఆ పురుషునే పొందును. 10

వేదవిదులు దేని అక్షరమని చెపుతున్నారో వీతరాగులగు యత్నపరులు దేన్ని ప్రవేశిస్తున్నారో దేనినికోరుతూ బ్రహ్మచర్యము అనుష్ఠించుచున్నారో ఆ పదమును నీకు సంగ్రహంగా చెప్తాను. 11

సర్వ (శరీర) ద్వారములను సంయమించి మనస్సును హృదయమందు బంధించి, బ్రహ్మరంధ్రమున ప్రాణవాయువును ఉంచి ఆత్మయోగముపొంది బ్రహ్మకు నామమైన ఓం అను ఒక అక్షరమును ఉచ్ఛరిస్తూ నన్ను నిరంతరాయముగా తలుస్తూ శరీరమును విడిచిపోతున్నాడో అతడు పరమగతిని పొందుతున్నాడు. 12, 13

అనన్య చేతస్కుడై ఎవడు నన్ను నిత్యశః ఎప్పుడూ స్మరిస్తాడో నిత్యయుక్తుడైన అతనికి నేను సులభుడను. 14

పరమమైన సంసిద్ధిని పొందిన మహాత్ములు నన్ను పొందినవారై మరల దుఃఖాలయమూ అశాశ్వతమూ అయిన జన్మపొందరు. 15

బ్రహ్మలోకము వరకూగల లోకాలన్నీ వెళ్ళి తిరిగి రావలసినదే. నన్ను పొందితే పునర్జన్మలేదు. 16

ఎవరు బ్రహ్మదేవుని పగలు సహస్రయుగపర్యంతమైనదని ఎరుగుదురో వారు రాత్రింబగళ్ళ తత్వము నెరిగినవారు. 17

పగటి ప్రారంభమునందు అవ్యక్తమునుండి సర్వ చరాచర వస్తువులు పుట్టుచున్నవి. రాత్రి ప్రారంభముతో అవ్యక్తమునందే లీనమౌతున్నవి. 18

అట్టి ఈ భూతగ్రామమే అవశమై పుట్టి పుట్టి రాత్రియందు లయమౌతున్నవి. తిరిగి పగలుపుట్టుచున్నవి. 19

ఏ భావము ఆ అవ్యక్తముకంటె వేరైనదీ పరమూ అగోచరమూ సనాతనమూ అయినదో ఆ భావము సర్వభూతములూ నశించినా తానునశించదు. 20

అవ్యక్తము అక్షరమూ అని చెప్పబడిన అతనిని పరమగతిగా చెపుతున్నారు. దేనినిపొంది తిరిగిరారో అది నా పరమధామము. 21

ప్రాణులు ఎవనిలోపల ఉన్నవో ఎవనిచేత ఈ సమస్తజగత్తూ వ్యాపించబడి ఉన్నదో ఆ పరమపురుషుడు అనన్య భక్తిచేతనే పొందదగినవాడు. 22

ఏ కాలమందు శరీరము విడిచిన యోగులు అనావృత్తినీ ఆవృత్తినీ పొందుతున్నారో ఆకాలము చెప్తాను. 23

అగ్ని జ్యోతి పగలు శుక్లపక్షము ఆరునెలల ఉత్తరాయణము ఉన్న మార్గమందు ప్రయాణమైన బ్రహ్మవిదులు బ్రహ్మమును పొందుతున్నారు. 24

ధూమము రాత్రి కృష్ణపక్షము దక్షిణాయనము గల మార్గమున వెళ్ళిన యోగి చంద్రలోకమునకు వెళ్ళి మరలి తిరిగివచ్చుచున్నాడు. 25

శుక్లకృష్ణములనే రెండు గతులున్నూ జగత్తుకు శాశ్వతములని తలపబడుతున్నాయి. ఒకదానిలో పునరావృత్తిలేదు. ఇంకొకదానిచేత మళ్ళీ జన్మమెత్తుతున్నాడు. 26

ఈరెండు మార్గాలు తెలుసుకుంటున్న యోగి ఎవ్వడూ మోహము పొందడు. కనుక నీవు సర్వకాలములందూ యోగయుక్తుడవుకమ్ము. 27

యోగి దీనిని తెలుసుకుని వేద యజ్ఞ దాన తపముల యందు ఏ పుణ్యఫలము చెప్పబడియున్నదో ఆది అంతా అతిక్రమించిన ఫలము. ఆద్యము పరమమూ అయిన స్థానము పొందుతున్నాడు. 28

9వ అధ్యాయము

రాజవిద్యా రాజగుహ్యా యోగము

దేనిని తెలుసుకుని అశుభమునుండి విముక్తుడవు కాగలవో ఆ రహస్య విజ్ఞానముతో ఈ జ్ఞానము నీకు చెప్తాను. 1

ఇది రాజవిద్యా రాజగుహ్యము. ఉత్తమమూ పవిత్రము ప్రత్యక్షావగమ్యము ధర్మ్యమూ చెయ్యడానికి సుసుఖం అవ్యయమూ. 2

ఈ ధర్మములో శ్రద్ధలేనివారు నన్నుపొందక మృత్యురూప సంసార మార్గములోనికి మరలుచున్నారు. 3

ఈ సర్వజగత్తూ అవ్యక్తమూర్తినైన నాచేత వ్యాపించబడినది. సర్వభూతములూ నాయందున్నవి. నేను వానియందు లేను. 4

భూతములు నాయందు ఉన్నవీకావు. నా ఐశ్వర్యమైన యోగము చూడుము. నాయొక్క ఆత్మ భూతములను భరించునదీ భూతభావనా అయి నా భూతస్థముకాదు. 5

ఏరీతిగా సర్వత్రా సంచరించే మహావాయువు ఎప్పుడూ ఆకాశమునందున్నదో అలాగే సర్వ భూతములున్నూ నాయందుండునని తెలుసుకో. 6

సమస్త ప్రాణులూ కల్పాంతమున నాదైన ప్రకృతిని పొందుతున్నాయి. కల్పాదిని వానిని మరల సృష్టించుచున్నాను. 7

నా ప్రకృతి నవలంబించి మళ్ళీమళ్ళీ సృజిస్తున్నాను. భూతములు ప్రకృతి వశములై ఉండుటవల్ల అస్వతంత్రములు. 8

ఆ కర్మములందు అసక్తుడనై ఉదాసీనునివలె ఉండే నన్ను కర్మములు బంధించవు, 9

అధ్యక్షుడనై నేనుండగా ప్రకృతి చరాచరములను పుట్టించుచున్నది. ఈ కారణముచేత జగత్తు విపరివర్తిస్తున్నది. 10

నా పరంభావమును ఎరుగని మూఢులు భూతమహేశ్వరుడను మానవ దేహధారినీ అయిన నన్ను అవమానిస్తున్నారు. 11

వారు వ్యర్థములైన ఆశలు గలవారు బుద్ధిహీనులూను. మోహిని రాక్షసి ఆసురీ అయిన ప్రకృతిని ఆశ్రయించిన వారౌతున్నారు. 12

మహాత్ములైతేనో దైవీం ప్రకృతి నాశ్రయించి నన్ను సమస్త ప్రాణులకూ ఆదిననీ నాశములేనివాడననీ తెలుసుకుని అనన్యమనస్కులై నన్నారాధించుచున్నారు. 13

ఎప్పుడూ నన్నుగురించి కీర్తించుచూ దృఢవ్రతులై ప్రయత్నించుచు భక్తితో నమస్కరించుచు నిత్యయుక్తులై నన్ను ఉపాసిస్తున్నారు. 14

మరికొందరు జ్ఞానయజ్ఞముచే పూజిస్తూ ఏకత్వ భావముతోనూ పృథక్‌భావముతోనూ విశ్వతోముఖుడనగు నన్ను ఉపాసిస్తున్నారు, 15

క్రతువును నేనే యజ్ఞమును నేనే స్వధామ్ నేను ఔషధము మంత్రము ఆజ్యము అగ్ని హోమకర్మము నేనే. 16

ఈ జగత్తునకు నేనే తండ్రిని తల్లిని ధాతా పితామహః తెలిసి

కొనవలసిన వస్తువు. పవిత్రమూ ఓంకారమూ ఋక్సామ యజుర్వేదాలూను. 17

గతి భర్త ప్రభువు సాక్షి నివాసము శరణము సుహృత్ సృష్టి ప్రళయములు నిధానమద్యయమ్ బీజమ్. 18

నేను తపింపజేయుచున్నాను. నేను వర్షమును కురిపిస్తున్నాను. నిలుపుతున్నాను, మృత్యువూ అమృతత్వమూనేను, సత్తూఅసత్తూనేను. 19

త్రైవిద్యలను తెలిసినవారు సోమపానము చేసినవారు పాపాలు తొలగినవారు యజ్ఞములచే నన్ను పూజించి స్వర్గము వేడుతున్నారు. 20

వారు పుణ్యఫలమైన సురేంద్రలోకమునుపొంది దివిలో దివ్యములైన దేవభోగములను పొందుతున్నారు. 20

వారు ఆ విశాలమైన స్వర్గలోకమును అనుభవించి పుణ్యము క్షీణింపగా మర్త్యలోకము ప్రవేశిస్తున్నారు. ఈవిధముగా త్రయీ ధర్మ మనుష్ఠించేవారైన కామాభిలాషులు రాకపోకడలు పొందుతున్నారు

ఏ జనులు ఇతరములేక నన్ను తలచుకొనుచు ఉపాసిస్తారో అట్టి నిత్యాభియుక్తుల యోగక్షేమము నేను వహిస్తున్నాను. 22

ఎవరేనా అన్యదేవతా భక్తులై శ్రద్ధతో పూజిస్తే వారుకూడా నన్నే విధితప్పి ఆరాధిస్తున్నారు అన్నమాట. 23

సర్వ యజ్ఞములలో భోక్తనూ ప్రభువునూ నేనే. నన్ను వారు తత్త్వతః తెలుసుకోడములేదు. అందువల్ల జారిపోతున్నారు, 24

దేవవ్రతులు దేవతలను పొందుతున్నారు. భూతములను పూజించేవారు భూతములను పొందుతున్నారు. నన్ను పూజించేవారు నన్నే పొందుతున్నారు. 25

ఎవడు నాకు భక్తితో పత్రం పుష్పం ఫలం తోయం ఇస్తు న్నాడో అట్టి యత్నశీలునిచే భక్తిగా సమర్పించబడిన వాటిని నేను ఆర గించుచున్నాను. 26

ఏమిచేసినా ఏమితిన్నా దేనిని దానముచేసినా ఏ తపస్సుచేసినా దానిని నాకు అర్పణము చేయుము. 27

ఈ ప్రకారముగా సన్న్యాసయోగ యుక్తాత్ముడవై శుభాశుభ ఫలములు గల కర్మబంధముల నుండి మోక్షము పొందగలవు. అలాగ విడువబడినవాడవై నన్ను పొందగలవు. 38

నేను సర్వ భూతములయందూ సముడను. నాకు ద్వేషింపదగిన వాడు లేడు, ప్రియుడూలేడు. ఎవరైతే నన్ను భక్తితో సేవిస్తారో వారు నాయందూ నేను వారియందూ ఉన్నాము. 29

బాగా దురాచారుడైనా అనన్య భక్తిలో నన్ను భజిస్తే అతడు సాధువనే తలపబడ దగినవాడు ఏమంటే అతడు సరియైన మనస్సు గలిగున్నాడు, అతడు త్వరగా ధర్మాత్ముడు అవుతున్నాడు, శాశ్వత మైన శాంతిని పొందుతున్నాడు. నాయొక్క భక్తుడు చెడిపోడు. 30, 31

స్త్రీలూ వైశ్యలూ శూద్రులూ పాపజన్మము గలవారుకూడా నన్ను ఆశ్రయించి పరాగతిని పొందుతున్నాడు. 32

పుణ్యాత్ములూ, బ్రాహ్మణులూ భక్తరాజర్షులూ సంగతి చెప్పనేల? అనిత్యమూ అసుఖమూ అయిన ఈలోకముపొంది నన్నుభజింపుము. 33

నాయందే మనసు గలవాడవూ నా భక్తుడవూ నన్నే పూజించే వాడవూ కమ్ము. నన్నే నమస్కరించుము. ఈరీతిగా నాయందే నిలిపి మత్పరాయణుడవై నన్నే పొందగలవు, 34

విభూతియోగము

10 వ అధ్యాయము

మళ్ళీ విను నా పరమవాక్కులను నీకు ప్రియములైన వాటిని నీ హితము కొరకు చెప్పుచున్నాను. 1

నా పుట్టుకను సురగణములూ మహర్షులూ ఎరుగరు. నేను దేవతలకూ మహర్షులకూ ఆదిని గదా ? 2

ఎవడు నన్ను అజునిగనూ అనాదిగనూ లోకమహేశ్వరునిగనూ తెలుసుకుంటున్నాడో మర్త్యులలో అసమ్మూఢుడు సర్వ పాపములనుండి పూర్తిగా విడువబడుతున్నాడు. 3

బుద్ధి జ్ఞానమూ మోహరాహిత్యమూ క్షమా సత్యమూ దమమూ శమమూ సుఖమూ దుఃఖమూ పుట్టుకా నాశమూ భయమూ అభయమూ అహింస సమత్వము తుష్టి తపస్సు దానమూ కీర్తి అపకీర్తి ప్రాణుల నానావిధాలైన గుణములు నావల్లనే కలుగుతున్నాయి. 4, 5

ఈ లోకుల పూర్వులు సప్తమహర్షులూ నలుగురు దేవర్షులూ మనువులూ నాభావమునే గలవారై నాసంకల్పము వల్లనే పుట్టిరి. 6

ఈ నా విభూతినీ, యోగమునూ తత్త్వతః ఎవడు తెలుసుకుంటున్నాడో అతడు చలించని యోగముతో కూడివుంటాడు. ఈవిషయములో సందేహములేదు. 7

నేను సర్వమునకూ పుట్టుకను, నావలన సర్వమూ ప్రవర్తిస్తున్నది. ఇట్లని తెలుసుకొని భావ సమన్వితులైన బుధులు నన్ను భజిస్తున్నారు. 8

నాయందు మనస్సు కలవాలూ నాయందే ప్రాణాలు గలవారూ ఒకరికొకరు బోధించుకుంటూ నన్నుగురించి మాట్లాడుకుంటూ నిత్యమూ తృప్తి పొందుతున్నారూ ఆనందిస్తున్నారు. 9

సంతతమూ యుక్తులై ప్రీతిపూర్వకముగా భజించేవారికి దేనిచేత వారు నన్ను పొందగలరో అలాటి బుద్ధియోగమును నేనుఇస్తున్నాను. 10

వారికి దయ చూపించడానికి నేనే వారియందు నిలిచి సమానమైన జ్ఞానదీపముతో అజ్ఞానమువల్ల కలిగిన చీకటిని నాశము చేస్తున్నాను. 11

"నీవు పరబ్రహ్మవు పరంధాముడవు పరమ పవిత్రుడవు. పురుషునిగా శాశ్వతునిగా దివ్యునిగా ఆది దేవునిగా అజునిగా విభునిగా సర్వ ఋషులూ దేవర్షి నారదుడూ అసితుడు దేవలుడు వ్యాసుడూ చెపుతున్నారు నీవున్నూ అట్లే చెప్పుచున్నావు. 13

నీవు నాకు చెప్పేదంతా నిజమని నమ్ముతున్నాను. భగవన్ నీ నిజ స్వరూపమును దేవతలు ఎరుగరు. రాక్షసులునూ ఎరుగరుకదా? 14

పురుషోత్తమా భూత భావనా భూతేశ దేవదేవ జగత్పతీ నిన్ను నీవే ఎరుగుదువు. 15

ఏ విభూతులచే నీవు ఈ లోకములను వ్యాపించి నిలిచి ఉన్నావో దివ్యములైన ఆ విభూతులను పూర్తిగా చెప్పుటకు నీవే తగుదువు. 16

యోగివైన నిన్ను నేను సదా ఏ రీతిగా చింతనము చేస్తూ తెలుసుకోగలను? నీవు ఏ యే భావములలో చింతింపదగిన వాడవు అవుతున్నావు? 17

జనార్దనా విస్తరముగా నీ యోగమునూ విభూతినీ మళ్ళీ చెప్పు.

ఏ మంటే నీ అమృత వాక్కులు వింటున్న నాకు తృప్తి కలగడం లేదు." 18

"ఇప్పుడు దివ్యములైన నావిభూతులను చెప్పుతా. ప్రాధాన్యత ననుసరించి చెపుతా. విస్తారతకు అంతులేదు. 19

సర్వ భూతాశయ స్థితుడనైన ఆత్మను. నేను భూతములకు ఆ దినీ మధ్యమునూ అంతమునూ.

ఆదిత్యులలో విష్ణును జ్యోతులలో సూర్యుడను, మరుత్తులలో మరీచిని. నక్షత్రములలో చంద్రుడను 21

వేదాలలో సామ వేదమును దేవతలలో ఇంద్రుడను ఇంద్రియా లలో మనస్సును ప్రాణులలో చేతనమును. 22

రుద్రులలో శంకరుడను యక్షరక్షస్సులలో కుబేరుడను, వసువు లలో అగ్నిని శిఖరములలో మేరువును. 23

పురోహితులలో బృహస్పతిని. సేనానులలో కుమారస్వామిని. సరస్సులలో సాగరాన్ని 24

మహర్షులలో భృగువును వాక్కులలో ఒకే అక్షరాన్ని. యజ్ఞము లలో జప యజ్ఞమును స్థావరాలలో హిమాలయాల్ని 25

వృక్షాలలో అశ్వత్థమును. దేవర్షులలో నారదుడను. గంధర్వులలో చిత్రరధుడను. సిద్ధులలో కపిలుడను 26

అశ్వములలో ఉచ్చైశ్రవమును గజములలో ఐరావతమును నరు లలో రాజును. 27

ఆయుధాలలో వజ్రాన్ని ఆవులలో కామధేనువును ప్రజన కార ణుడైన కందర్పుడను, సర్పములలో వాసుకిని 28

నాగులలో అనంతుడను జలములలో వరుణుడను పితరులలో
అర్యముడను నియమించేవారిలో యముడను. 29

దైత్యులలో ప్రహ్లాదుడును, లెక్క పెట్టేవారిలో కాలమును మృగ
ములలో మృగేంద్రుడను పక్షులలో వైనతేయుడను 30

వేగముగలవారిలో పవనమును ఆయుధము ధరించినవారిలో
రాముడను నీటిజంతువులలో మకరమును నదులలో జాహ్నవిని 31

సర్గములలో ఆదీ మధ్యమూ అంతమూ నేను. విద్యలలో
అధ్యాత్మవిద్యను మాటలలో వాదమును. 32

అక్షరములలో అకారమును. సమాసాలలో ద్వంద్వ సమాసాన్ని.
అక్షయమైనకాలమును నేనే. విశ్వతోముఖుడైన బ్రహ్మను 33

సర్వహరమైన మృత్యువును నేను ముందుపుట్టబోయే సర్వమూ
స్త్రీలకీర్తి. శ్రీ వాక్, స్మృతీ, తెలివీ ధైర్యమూ క్షమా నేనే 34

సామములలో బృహత్సామమును ఛంధస్సులలో గాయత్రి మాస
ములలో మార్గశిరము ఋతువులలో వసంతము 35

వంచనలలో ద్యూతమును తేజోవంతుల తేజమును జయమునూ
యత్నమునూ, సాత్త్వికులలో సత్త్వమును 36

వృష్ణివంశస్థులలో వాసుదేవుడును పాండవులలో ధనంజయుడను
మునులలో వ్యాసుడను కవులలో శుక్రాచార్యుడను 37

దండించేవారి దండనమును జయించే వారి నీతిని రహస్యము
యొక్క మౌనమును జ్ఞానవంతుల జ్ఞానము 38

సర్వభూతములకూ బీజమును చరాచర భూతము ఏది కలదో అది
నన్ను వినాగాలేదు. 39

నా దివ్య విభూతులకు అంతములేదు. అయినా ఈ విభూతి విస్తరణ నాచేత ఉద్దేశముతో చెప్పబడినది 40

విభూతి మత్త్వమూ శ్రీమంతమూ ఊర్జితమూ అయిన వస్తువు ఏదేది కలదో అదది నా తేజోంశ సముద్భవమనే తెలుసుకో 41

ఈ బహుత్వాన్ని గ్రహించుటవల్ల నీకు ఏమి ప్రయోజనమూ? నేను ఈ సర్వజగత్తును ఏకాంశముచే వ్యాపించిఉన్నాను.

11వ అధ్యాయము

విశ్వరూప సందర్శన యోగము

"నన్ను అనుగ్రహించడానికి పరమమూ రహస్యమూ అయిన అధ్యాత్మ వచనములు ఏవి నీచేత చెప్పబడినవో వానిచేత నాయీ మోహము పోయినది. 1

నీ వల్ల తాత్త్వికంగా ప్రాణి ఉత్పత్తి వినాశనములు విన్నాను. మహిమలూ వినబడ్డాయి. 2

నీ గురించి చెప్పినదంతా అంతే, పురుషోత్తమా నీ ఐశ్వర్య రూపమును చూడగోరుచున్నాను. 3

నేను దానిని చూడ శక్యుడనని తలంచితే నీవు నాశరహితమైన రూపమును నాకు చూపుము." 4

"చూడు పార్థా నా నానావిధములైన దివ్యములైన నానావర్ణాకృతులూ వందలూ వేలూ అయిన నా రూపాలు. 5

సూర్యులను వసువులను రుద్రులను అశ్వినులను మరుత్తులను చూడు. అలాగే ఇదీ వరకు చూడబడని పెక్కు ఆశ్చర్యాలు చూడు. 6

చరాచర జగత్తు సర్వమూ ఇంకను దేనిని చూడగోరుతున్నావో దానినీ నా ఈ శరీరములో ఒక చోట ఉన్నదానిని చూడు 7

ఈ నీ కన్నులతో నన్ను చూడ శక్యుడవుకావు. దివ్య చక్షువును నీకు ఇస్తున్నాను. ఈశ్వరమైన నా యోగమును చూడు 8

అని చెప్పి హరి మహాయోగేశ్వరుడు పార్థునకు పరమరూపమును-ఈశ్వరమైన దానిని చూపించాడు. 9

అనేక ముఖాలూ కళ్లూతో అనేకాద్భుత దర్శనము, అనేక దివ్యా భరణ దివ్యాయుధాలదీ 10

దివ్య మాలికలు ధరించినదీ దివ్య గంధానులేపనమూ సర్వాశ్చర్య మయమూ దేవము అనంతం విశ్వతోముఖమూ 11

ఆకాశంలో వేయి సూర్యుల కాంతి ఒక్కమారే లేచితే అది ఆ మహాత్ముని కాంతికి పోలేది అవుతుంది 12

అప్పుడు అర్జునుడు అనేక విధాలుగా విభజింపబడిన సర్వజగత్తును దేవదేవుని శరీరములో ఒకచోట ఉన్నట్టు చూచాడు 13

అప్పుడు అర్జునుడు ఆశ్చర్య విష్టుడూ గగుర్పు చెందినవాడూ అయి దేవుని శిరసా నమస్కరించి చేతులు జోడించి అన్నాడు 14

"దేవా నీ శరీరములో సర్వ దేవతలనూ విశేష భూత సంఘములను నాభికమలమునందలి ఈశుడగు బ్రహ్మను ఋషులనూ నాగులనూ చూస్తున్నాను 15

విశ్వరూపుడవైన విశ్వేశ్వరా అనేక బాహువులు ఉదరములు ముఖములూ నేత్రములూ, అంతమూ మధ్యమూ ఆదీలేని నిన్ను అంతటా చూస్తున్నాను 16

నిన్ను అంతటను కిరీటములు గదలు చక్రములు ధరించిన వానివిగా తేజోరాశిగా అంతటా వెలిగే వానివిగా చూడకష్టమైన వానివిగా జ్వలించే అగ్నీ సూర్యుడూ కాంతిగల వానిగా అపరిచ్ఛిన్నునిగా చూచుచున్నాను 17

నీవు అక్షరుడవు పరముడవు తెలుసుకో దగినవాడవు. నీవు విశ్వమునకు పరమ నిధానమవు నీవు అవ్యయుడవు. శాశ్వతధర్మ రక్షకుడవు, సనాతనుడైన పురుషుడవు 18

అనాది మధ్యాంతముడవు అనంత వీర్యముడవు అనన్త బాహువవు శశిసూర్య నేత్రుడవు ప్రజ్వలించే అగ్నిహోత్రుని వంటి ముఖముగల వానివిగా నీ తేజస్సుచే ఈ విశ్వమును తపింపజేయుచున్న వానివిగా నిన్ను చూచుచున్నాను 19

ఓ మహాత్మా భూమ్యాకాశముల ఈ మధ్యప్రదేశమంతా దిక్కులన్నీ నీ యొక్క నిచేతనే వ్యాపింపబడి యున్నవిగదా? ఉగ్రమూ అద్భుతమూ అయిన నీ ఈ రూపమును చూచి ముల్లోకములూ చాలా బాధపడుతున్నాయి 20

ఈ సురసంఘములు నిన్ను ప్రవేశిస్తున్నవి. కొందరు భయపడి నిన్ను ప్రాంజలులై స్తుతిస్తున్నారు. మహర్షి సిద్ధ సంఘములు స్వస్తి పలికి పుష్కలములైన స్తోత్రములచే నిన్ను పొగుడుచున్నారు 21

రుద్రాదిత్యులూ వసువులూ సాధ్యులూ విశ్వేదేవతలూ అశ్వినులూ మరుత్తులూ ఉష్మపులూ గంధర్వ యక్ష అసుర సిద్ధసంఘాలూ అందరూ నిన్ను విస్మితులై చూస్తున్నారు 22

అనేక వక్త్రములూ నేత్రములూ కలిగి అనేక బాహువులూ ఉదరములూ బహు కరాళ దంష్ట్రిలూ కల నీ రూపమునుచూచి లోకులు భయపడుతున్నారు. నేను కూడానూ 23

ఆకాశాన్ని తాకుతూ అనేక వర్ణములతో ప్రకాశిస్తూ తెఱచిన నోళ్ళతో వెలుగుతూన్న విశాలనేత్రములతో ఉన్న నిన్నుచూచి భయపడిపోయి నేను ధైర్యమూ శాంతీ పొందలేక పోతున్నాను 24

కరాళ దంష్ట్రిలతో కాలానలాన్ని పోలిన నీ ముఖమును చూచి దిక్కులు తెలియకున్నాను. సుఖము పొందలేకున్నాను. ఓ దేవేశా జగన్నివాసా ప్రసన్నుడ వగుము 25

ఈ ధృతరాష్ట్ర పుత్రులు, రాజుల సంఘములూ భీష్మ ద్రోణ
కర్ణులూ మా పక్షమువారైన యోధముఖ్యులూ 26

త్వరపడుతూ కోరలతో భయంకరములైన నీ నోళ్ళలో ప్రవేశిస్తు
న్నారు. కొందరు పండ్లలో చిక్కి చూర్ణిత శిరస్సులతో కనబడు
తున్నారు 27

నదులూ అనేక వేగవంతములైన నీటి ప్రవాహాలూ సముద్రము
వైపే ప్రవహించినట్లు ఈ నరలోక వీరులు అభిజ్వలిస్తున్న నీ నోళ్ళలో
ప్రవేశిస్తున్నారు 28

ఏరీతిగా మిడతలు వినాశనము కొరకు వేగముగా బాగా మండు
తూన్న అగ్నిని ప్రవేశిస్తున్నవో అలాగే లోకులు కూడా సమృద్ధ వేగ
ముతో నాశనము కోసము నీ నోళ్ళు ప్రవేశిస్తున్నారు 29

మండుతూన్న నోళ్ళతో సమస్త లోకులనూ అన్నివైపులా
గ్రహించి మ్రింగుతున్నావు. నీ భయంకర కాంతులు తేజస్సులతో
సమస్త జగత్తునూ పూరించి తపింప చేస్తున్నాయి 30

ఓ దేవవరా! ఉగ్రరూపివగు నీ వెవరో నాకుచెప్పు. నీప్రవృత్తిని
తెలుసుకోలేక పోతున్నాను. ఆద్యుడవైన నిన్ను తెలుసుకో కోరుతు
న్నాను. నీకు నమస్కారాలు ప్రసన్నుడ వగుము" 31

నేను కాలమును. లోకక్షయము కొరకు విజృంభించినవాడను.
ప్రాణులను సంహరించడానికి ఇహమున ప్రవర్తించిన వాడను. శత్రు
సైన్యములలో ఏయోధులు ఉన్నారో వారందరూ నీవు లేకపోయినా
జీవించి ఉండరు 32

కనుక నీవులే. శత్రువులను జయించి కీర్తి పొందు. సమృద్ధమైన
రాజ్యము అనుభవించు. వీరు నా చేత నిదివరకే చంపబడ్డారు అర్జునా
నీవు నిమిత్త మాత్రుడవుకా. 33

నేను చంపిన ద్రోణునీ భీష్మణ్ణీ జయద్రథుణ్ణీ అలాగే తక్కిన యోధవీరుర్నీ నీవు చంపు. జంకకు. యుద్ధము చెయ్యి. యుద్ధములో శత్రువులను గెలుస్తావు 34

అర్జునుడు కేశవుని ఈ మాటలు విని చేతులు జోడించి వణుకుతూ కృష్ణునికి నమస్కరించి భయపడుతూ వినమ్రుడై గద్గద స్వరముతో మళ్ళీ పలికేడు 35

నిన్ను కీర్తించి జగత్తు సంతోషిస్తున్నది, సంతోషిస్తోంది కూడాను. రాక్షసులు భయపడి దిశలకు పరుగెత్తుతున్నారు. సర్వ సిద్ధ సంఘాలూ నమస్కరిస్తున్నాయి 36

నీకు ఎందుకు నమస్కరించరు మహాత్మా ఉత్కృష్టుడవూ బ్రహ్మకునూ ఆదికర్తవు, అనంతుడవు, దేవేశుడవు జగన్నివాసుడవు నీవు అక్షరుడవూ సదసత్తులను దాటినవాడవు 37

నీ వాదిదేవుడవు. పురాణ పురుషుడవు. నీవే విశ్వమునకు పరమ నిధానమవు. తెలిసినవాడవూ తెలియదగినవాడవూ. పరంధామమవు. అనంతరూపుడవు. నీ చేత విశ్వము వ్యాపించబడి ఉన్నది. 38

వాయువూ యముడూ అగ్ని వరుణుడూ చంద్రుడూ ప్రజాపతి పితామహుని ముందువాడూ నీవే ఆయివున్నావు. నమస్కారము నమస్కారము వెయ్యిమార్లు నీకు నమస్కారము మళ్ళీ మళ్ళీని 39

నీకు ముందూ వెనుకా ఇంకా అన్నివైపులా నమస్కారము అనంతవీర్య అమితవిక్రముడవు నీవు సర్వమునూ పూర్తిగా వ్యాపించి ఉన్నావు. అందు వలన సర్వమూ అయివున్నావు. 40

సఖుడవని తలచి అలక్ష్యముగా ఏమేమి అన్నానో ఓ కృష్ణా యాదవా సఖా అవి ఈ నీమహిమను తెలియక ప్రమాదమువల్లా చనువు చేతనూ 41

ఏది, హాస్యము చెయ్యడానికి విహారశయ్యా ఆసన భోజనాదులలో విన్నొక్కణ్ణినో, ఇతరుల ముందునో అన్నానో దానిని క్షమించుమని అప్రమేయుడవగు నిన్ను వేడుకుంటున్నాను 42

అప్రతిమ ప్రభావా! నీవు చరాచర లోకమునకు తండ్రివి. నీవు పూజింప తగినవాడవు. గరీయాన్ గురువవు. మూడు లోకాల్లోనూ నీకు సమానమైనవాడు లేడు. ఇక మించిన వాడెక్కడుంటాడు? 43

అందుకని శరీరమునువంచి నమస్కరించి ఈశ్వరుడవూ స్తుతించ దగినవాడవు అయిన నిన్ను అనుగ్రహించ వేడుచున్నాను. దేవా కుమారుని తండ్రివలె, సఖుడు సఖునివలె, ప్రియురాలిని ప్రియునివలె నన్ను సహించుటకు తగుదువు. 44

ఇది వరకు చూడనిది చూచి ఆనందిస్తున్నాను. నా మనస్సు భయముచేత చాలా బాధపడింది. దేవా ఆ రూపమునేనాకు చూపుము దేవేశ జగన్నివాసా అనుగ్రహించు 45

కిరీటమును ధరించిన వానిగా గద, చక్రము హస్తమునందుగల వానివిగా చూడ కోరుచున్నాను. సహస్ర బాహువులతో విశ్వమంతా అక్రమించినవాడా నాలుగు చేతుల ఆరూపమే అగుము'' 46

తేజోమయమూ విశ్వమంతానూఅంతములేనిది ఆద్యమ్ నీవుతప్ప ఎవరిచేతా చూడబడనిదీ అగు నా ఈ పరమరూపము ప్రసన్నుడనగు నా చేతనీకు నాయోగమువల్ల చూపబడినది. 47

ఈ రూపముగలనేను మానవలోకములో నీకంటె అన్యునిచే వేద యజ్ఞాధ్యయనముల చేతనైనా దానము క్రియలచేత ఉగ్రతపస్సు చేతకూడా చూచుటకు శక్యము కానివాడను 48

ఇటువంటి ఘోరమైన నా ఈ రూపమునుచూచి నీకు బాధవద్దు.

విమూఢ భావము వద్దు నీకు భయముపోయి ప్రీతమనస్కుడనై ఈ నా రూపమే మళ్లీ చూడు. 49

ఈ ప్రకారముగా వాసుదేవుడు అర్జునునికి చెప్పి అలాగే తన రూపమును తిరిగి చూపెను. ఆ మహాత్ముడు మళ్లీ సౌమ్య శరీరము గలవాడై భయపడిన అతనిని ఓదార్చెను, 50

"జనార్దన సౌమ్యమైన నీ మానుషరూపమును చూచి ఇప్పుడు తేటబడిన మనస్సు గలవాడను అయితిని. ప్రకృతినీపొందితిని." 51

"నా ఏ రూపాన్ని చూచినావో ఆ రూపము చూడదానికి దుర్లభమైనది. దేవతలుకూడ ఎప్పుడూ ఈరూప దర్శన కాంక్షులే. 52

నన్ను ఏరూపంతో చూచినవాడవో, ఈ విధమైన నేను వేదములచేత చూడ శక్యుడనుకాను తపస్సుచేతా దానముచేతానూ యజ్ఞము చేతనూకాను. 53

ఈ విధమగునేను అనన్య భక్తిచేతనే తత్త్వముగ తెలుసుకొనుటకూ చూచుటకూ ప్రవేశించుటకు శక్యుడను. 54

నా కర్మలను చేయువాడూ నన్నేపరమముగా ఎంచేవాడూ నా భక్తుడు తగులము లేనివాడూ, సర్వభూతములయందూ వైరములేనివాడూ ఎవడోవాడు నన్ను పొందుతున్నాడు. 55

12వ అధ్యాయము

భక్తియోగము

నాయందు మనస్సునిలిపి నిత్యయుక్తులై పరమశ్రద్ధతోకూడి ఎవరునన్ను ఉపాసిస్తారో వారు యుక్తతములు. 2

ఎవరు అక్షరమూ అనిర్దేశ్యమూ అవ్యక్తమూ సర్వగమూ అంచిత్యమూ కూటస్థము అచలమూ ధ్రువమూ అక్షరమూ అయిన దానిని ఇంద్రియములను నియమించి సర్వత్రా సమబుద్ధితో ఉపాసిస్తారో వారు నన్నేపొందుతున్నారు. 3,4

అవ్యక్తాసక్తులైన వారికి క్లేశము అధికతరము అవ్యక్త బ్రహ్మ మార్గము దేహవంతులచే కష్ట దుఃఖముగా పొందబడుచున్నది 5

ఎవరైతే సర్వ కర్మలూ నాయందు విడిచి నన్నే పరమగతిగా తలచినవారై అనన్య యోగముతో నన్నే చింతిస్తూ ఉపాసిస్తున్నారో నాయందు ఆవేశించిన చిత్తముగల అలాటి వారికి నేను మృత్యు సంసార సాగరమునుండి అచిరకాలములోనే లేవనెత్తేవాడను అవుతాను 6, 7

నా యందే మనస్సును స్థిరము చేయుము. నాయందు బుద్ధిని ప్రవేశపెట్టుము. ఆ తరవాత నా యందే నివసిస్తావు సంశయం లేదు. 8

ఒకవేళ చిత్తమును నా యందు స్థిరముగా నిలుపుటకు శక్యుడవు కాకపోతే అభ్యాసయోగము చేత నన్ను పొందగోరుము 9

అభ్యాసము నందునూ అసమర్థుడవైతే నా కర్మపరుడవుకా. నా కొరకే కర్మలు చేస్తున్నా కూడా సిద్ధి పొందగలవు 10

నన్ను గూర్చిన ఈ యోగము ఆశ్రయించి దీనినీ చెయ్యసమర్థుడవు కాకపోతే నియతమనస్కుడవై సర్వకర్మ ఫలత్యాగము చెయ్యి 11

అభ్యాస (యోగ) ము కంటె జ్ఞానము శ్రేయమైనది జ్ఞానము కంటె ధ్యానము విశేషము. ధ్యానము కంటె కర్మఫల త్యాగము. త్యాగానంతరము శాంతి కలుగుచున్నది 12

సర్వభూతములకూ ద్వేషి కానివాడూ మైత్రికలవాడూ కరుణగలవాడూ నిర్మముడూ నిరహంకారుడూ సమదుఃఖసుఖి సంతుష్టుడూ యోగీ యత్మాత్తుడూ దృఢనిశ్చయము గలవాడూ నా భక్తుడూ ఎవడు కలడో వాడు నాకు ప్రియుడు. 14

అపేక్షలేనివాడు శుచిదక్షుడుఉదాసీనుడు వ్యథలేనివాడు సర్వారంభపరిత్యాగి నా భక్తుడు ఎవడు కలడో వాడే నాకు ప్రియుడు 16

ఎవడు హర్షించడో ద్వేషించడో శోకము పొందడో కాంక్షించడో ఎవడు శుభా శుభపరిత్యాగియో అట్టి భక్తుడు నాకు ఇష్టుడు 16

శత్రు మిత్రులయందూ అలాగే మానావ మానములయందూ సముడూ శీతోష్ణసుఖదుఃఖములయందు సముడూ గుంపుకు దూరంగా ఉండేవాడూ. 17

నిందాస్తుతులు సమమైనవాడూ మౌనీ దేనిచేతనైనా సంతుష్టి పొందేవాడూ ఒక నివాసస్థానమంటూ లేనివాడు స్థిరమతీ భక్తిగలవాడు అయిన నరుడు నాకు ఇష్టుడు. 18

ఎవరు శ్రద్ధావంతులై నన్నే పరమగతిగానమ్మి ఈ అమృతరూపమైన ధర్మమును యథోక్తముగాఆచరిస్తున్నారో అట్టి భక్తులు నాకు అతి ప్రియులు. 19

13 వ అధ్యాయము

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

ప్రకృతినీపురుషునీ క్షేత్రమునూ క్షేత్రజ్ఞునీ జ్ఞానమునూ జ్ఞేయమునూ వీటిని తెలియగోరుతున్నాను. 1

ఈ శరీరము క్షేత్రమని పిలవబడుతుంది. దీనిని ఎవడు తెలుసుకుంటున్నాడో వానిని క్షేత్రజ్ఞుడని వానిని తెలిసినవారు చెప్పుదురు. 2

సర్వక్షేత్రములందూ నన్ను క్షేత్రజ్ఞునిగాకూడ తెలుసుకొనుము. క్షేత్రక్షేత్రజ్ఞుల జ్ఞానము ఏది కలదో అదేజ్ఞానమని నామతము. 3

ఆ క్షేత్రము ఏదో ఎటువంటిదో ఎట్టివికారములు కలదో దేని నుంచి ఏదో, ఆక్షేత్రజ్ఞుడు ఎవడో ఎట్టి ప్రభావముగలవాడో దానిని సంక్షేపముగా నావలన విను.

ఋషులవలన బహుధా వేఱువేఱుగా వివిధ ఛందస్సులలో గానము చేయబడినదీ హేతువులతో బాగుగా నిశ్చయింపబడిన బ్రహ్మసూత్ర వాక్యములతో కూడా చెప్పబడింది. 5

మహాభూతములూ అహంకారమూ బుద్ధి అవ్యక్తములూ దశైకేంద్రియాలూ (5 + 5 + మనస్సు), ఇంద్రియ విషయములు అయిదూ. 6

ఇచ్ఛా, ద్వేషము సుఖము దుఃఖమూ దేహేంద్రియసముదాయమూ చేతన ధైర్యమూ (అనే) ఈ క్షేత్రము వికారములతో కూడినది మొత్తముగా చెప్పబడింది. 7

అమానిత్వము అదంభిత్వము అహింసా క్షాంతి ఆర్జవమూ ఆచార్యోపాసనమూ శౌచమూ స్థైర్యమూ ఆత్మనిగ్రహమూ 8

ఇంద్రియార్థములలో వైరాగ్యమూ అనహంకారమూ, జన్మ మృత్యు జరావ్యాధి దుఃఖ అనుదర్శనమూ. 9

పుత్రదార గృహాదులలో ఆసక్తి తగులమూ లేకుండుటా ఇష్టానిష్టములు వచ్చినప్పుడు ఎప్పుడూ సమచిత్తత్వము కలిగియుండుటా 10

నాయందు అనన్యమైన యోగముతో అవ్యభిచారిణి భక్తి ఏకాంత దేశము సేవించుటా జనసంసదిలో అరతీ 11

నిత్యమూ అధ్యాత్మజ్ఞానము కలిగి యుండుటా తత్వజ్ఞానార్థమును దర్శించుటా ఇది జ్ఞానమని చెప్పబడినది ఏది దీనికి వేరుగా ఉండునో అది అజ్ఞానము. 12

ఏది జ్ఞేయమో దేనిని తెలుసుకొని అమృతము పొందుతాడో దానిని బాగుగా చెపుతాను. అనాదీ పరంబ్రహ్మ అది సత్తని గాని అసత్తనిగాని చెప్పబడదు. 13

అది సర్వతఃపాణిపాదమూ సర్వతఃఅక్షిశిరోముఖమూ సర్వతః చెవులు గలదయి లోకము సర్వమునూ ఆవరించుకొని ఉన్నది. 14

అది సర్వేంద్రియగుణములనూ ప్రకాశింపజేసేది సర్వేంద్రియములు వర్జించినదీ అసక్తము సర్వాన్నీ భరించేదే అయినా నిర్గుణము గుణములను అనుభవించేదీ 15

ప్రాణుల వెలుపలా లోపలా కదలనిదీ కదిలేదీ కూడాను. సూక్ష్మత్వమువల్ల అది అవిజ్ఞేయమూ దూరస్థమూ అంతికస్థమూనూ 16

అదివిభజించ బడనిదైనా విభజించబడిన దానివలె ఉన్నదీ, భూతములను భరించునదీ గ్రసించేదీ ప్రభవింప జేసేదీ అని తెలుసుకోవాలి. 17

అది జ్యోతిషామపిజ్యోతి తమస్సుకావలది జ్ఞానమూ జ్ఞేయమూ జ్ఞానగమ్యమూ సర్వప్రాణుల హృదయములలో విశేషించి ఉన్నది (విష్ఠితం) 18

స్థావర జంగమమైన వస్తువు ఉన్నదంతా ఏది పుట్టుతున్నదో అది క్షేత్ర క్షేత్రజ్ఞ సంయోగమువల్లనే పుట్టుతున్నది. 27

సమముగా సర్వభూతములందూ ఉన్న పరమేశ్వరుని, అవి నశించినా నశించని వానినిగా ఎవడు చూస్తున్నాడో అతడే చూస్తున్నాడు. 28

సర్వత్ర సమవస్థితుడైన ఈశ్వరుని సమముగా చూస్తూ తన మనస్సుచేత ఆత్మను చంపుకోడు (లేదనడు). అందువల్ల పరాంగతిని పొందుతున్నాడు. 29

ఎవడైతే ప్రకృతివల్లనే అన్ని కర్మలూ చేయబడుతున్నట్లున్నూ అలాగే, ఆత్మనుచేయనివానిగనూ చూస్తున్నాడో అతదేచూచినవాడు. 30

ఎప్పుడు భూతపృథగ్భావము ఏకస్థమే అని చూస్తున్నాడో దాని నుండే విస్తరిస్తున్నదానిగనూ చూస్తున్నాడో అప్పుడు బ్రహ్మమును పొందుతున్నాడు. 31

అదిలేనివాడు అవడముచేతా నిర్గుణత్వమువల్లా నాశరహితుడు పరమాత్మ శరీరము నందున్నా ఏమీ చెయ్యడూ దేనివల్లా అంట బడడూ. 32

సర్వగతమైన ఆకాశము సూక్ష్మమౌటవలన ఏరీతిగా అంట బడదో అలాగే దేహములందు సర్వత్రా వ్యాపించిఉన్న ఆత్మ అంట బడదు. 33

ఒకడే అయిన రవి ఈ సమస్తలోకమునూ ఎలాగు ప్రకాశింప జేస్తునాడో అలాగే క్షేత్రి సమస్త క్షేత్రమును ప్రకాశింప జేస్తున్నాడు. 34

ఎవరు జ్ఞాన చక్షువులచేత ఈరీతిగా క్షేత్రక్షేత్రజ్ఞుల భేదమును భూతముల ప్రకృతిమోక్షమునూ తెలుసుకుంటారో వారు పరమును పొందుతున్నారు. 35

14 వ అధ్యాయము

గుణత్రయ విభాగ యోగము

దేనిని తెలుసుకుని మునులందరూ దీనినుండి పరాంసిద్ధిని పొందినారో అలాటి పరమ జ్ఞానములలో ఉత్తమమైన జ్ఞానమును మళ్లీ చెపుతున్నాను. 1

ఈజ్ఞానము నాశ్రయించి నా సాధర్మ్యము పొందినవారై సృష్టికాల (సర్గ) మందైననూ పుట్టరు, ప్రళయమందూ బాధపడరు 2

మహద్బ్రహ్మ నాయొక్క ఉత్పత్తిస్థానము (యోని) దాని యందు నేను గర్భమును ఉంచుచున్నాను. అందువల్ల సర్వభూతముల సంభవము కలుగుతున్నది. 3

సర్వయోనులలోనూ ఏమూర్తులు సంభవమౌతున్నాయో వానికి బ్రహ్మ మహత్‌యోని నేను బీజ ప్రదుడనైన తల్రిడివి. 4

ప్రకృతి సంభవములైన సత్వరజస్తమస్సులనే గుణములు అవ్యయుడైన దేహిని దేహము నందు బంధించుచున్నవి. 5

వానిలో సత్వము నిర్మలత్వము వల్ల ప్రకాశము కలుగజేసేటీ అనామయమూ సుఖసంగమూ జ్ఞానసంగమూలవల్ల బంధిస్తున్నది.

రజోగుణము రాగాత్మకమూ తృష్ణాసంగమును కలుగజేసేటీ అని తెలుసుకో. అది కర్మసంగముచేత దేహిని బంధిస్తున్నది. 7

తమను అజ్ఞానజము సర్వదేహాలకును మోహము కలగజేసేది అని తెలుసుకో. అది ప్రమాదము, బద్ధకము నిద్రలవల్ల బంధిస్తున్నది. 8

సత్వము సుఖమునందు చేరుస్తుంది. రజస్సు కర్మమునందు, తమము జ్ఞానమును కప్పి ప్రమాదము నందు చేరుస్తుంది. 9

రజో గుణమూ తమోగుణమూ అణచి సత్వము కలుగుతుంది. సత్త్వమూ తమస్సూ అణచి కలుగుతుంది రజస్సు. సత్తరజస్సులను అణచి తమస్సు కలుగుతుంది. 10

ఎప్పుడు ఈ శరీరమున సర్వద్వారములందూ ప్రకాశరూపమైన జ్ఞానము కలుగుతున్నదో అప్పుడు సత్త్వగుణము వివృద్ధమైనదని తెలుసుకోవాలి. 11

రజోగుణము వివృద్ధమైతే లోభత్వమూ ప్రవృత్తీ కర్మారంభమూ ఇంద్రియ నిగ్రహము (శమము) లేక పోవడమూ పట్టూ అనే లక్షణాలు పుట్టుతున్నాయి.

తమోగుణము వివృద్ధమైతే అప్రకాశమూ అప్రవృత్తీ ప్రమాదమూ మోహమూ కలుగుతాయి. 13

సత్త్వగుణము వృద్ధి అవుతూంటే దేహధారి ప్రళయము పొందితే అప్పుడు ఉత్తమ విదుల అమరలోకములను పొందు తున్నాడు. 14

రజోగుణ వృద్ధిలో ప్రలయము పొందితే కర్మసంగులలో పుట్టు తున్నాడు. అలాగే తమస్సులో ప్రవీనమైన వాడు మూఢయోనులలో పుట్టు తున్నాడు. 15

సుకృత కర్మలకు సాత్వికమూ నిర్మలమూ అయిన ఫలమనీ తమోగుణ కర్మకు అజ్ఞానము ఫలమనీ చెపుతారు 16

సత్త్వమువల్ల జ్ఞానమూ రజస్సువల్ల లోభమూ తమస్సువల్ల ప్రమాదమూ మోహమూ అజ్ఞానమునే కలుగుతున్నవి. 17

ఎప్పుడు ద్రష్టఅయి గుణములకంటె వేరైన కర్తను చూడడో ఆగుణముల కంటే అన్యుని తెలుసు కుంటాడో అతడు నా భావమును పొందుతున్నాడు

దేహిదేహసముద్భవములగు ఈ మూడు గుణములనూ దాటి జన్మ మృత్యు జరాదుఃఖములనుండి విముక్తుడై అమృతమును పొందు చున్నాడు. 20

"ఈ మూడు గుణములను అతిక్రమించినవాడు ఏ లక్షణముల
వాడగుచున్నాడు? ఏ ఆచారము గలవాడవుతున్నాడు? ఈ మూడు
గుణములనూ ఏ రీతిగా అతిక్రమించుచున్నాడు" 21

ఎవడు సంప్రాప్తించిన ప్రకాశమును ప్రవృత్తులను మోహమును
ద్వేషించడో, నివృత్తి అయిన వానిని కాంక్షించడో 22

ఉదాసీన వంతుడులాగ ఉండి గుణములచేత చలించడో, గుణ
ములు వర్తిస్తున్నవి అని మాత్రము ఎవడు ఉంటాడో, చలించడో 23

సమ సుఖ దుఃఖి, స్వస్థుడూ, సమలోష్టాశ్మ కాంచనుడూ తుల్య
ప్రియాప్రియుడు ధీరుడూ తుల్యనిందా సంస్తుతుడూ మానావ మాన
సమానుడూ, మిత్రా అరిపక్షతుల్యుడూ సర్వ ఆరంభపరిత్యాగీ అతనిని
గుణాతీతుడు అంటారు. 25

ఎవడు నన్నే అవ్యభిచారి భక్తియోగముతో సేవిస్తాడో అతడు
ఈ గుణములను దాటి బ్రహ్మ అగుటకు సమర్థుడగుచున్నాడు 26

నేను అమృత అవ్యయ శాశ్వత ధర్మ ఏ కాంతిక సుఖ బ్రహ్మ
మునకు ప్రతిష్ఠను అయివున్నాను. 27

15వ అధ్యాయము

పురుషోత్తమ ప్రాప్తియోగము

మూలము పైకి శాఖలు కిందికీ గలిగి అవ్యయమని చెప్పబడే అశ్వత్థమునకు ఛందములే ఆకులు - దానిని ఎవడు తెలుసుకుంటున్నాడో అతడు వేదములు తెలిసినవాడు 1

ఆ చెట్టు కొమ్మలు గుణప్రవృద్ధములు, శబ్దాది విషయములు దాని చివుళ్లు. అది కిందికీ మీదికీ వ్యాపించి ఉన్నది. మనుష్య లోకమునందు కర్మాను బంధకారులు దానివేళ్లు కిందికి బాగుగా విస్తరించి ఉన్నవి. 2

దాని రూపము అలాటిదని ఇహములో తెలియబడడము లేదు. దానిపై కొస తెలియడములేదు, ఆదీ తెలియరాలేదు. దాని స్థితి తెలియడములేదు. వేళ్లు బాగా తన్నిన ఈ అశ్వత్థమును దృఢమైన అసంగమనే శస్త్రముతో నఱికిన తర్వాత, ఏ స్థానానికి వెళ్ళినవారు తిరిగి వెనుకకు రారో, యెవని నుండి ఈ పురాణ ప్రవృత్తి వ్యాపించిందో ఆ ఆది పురుషుణ్ని శరణుపొందును. ఆ పదమే వెదకబడాలి. 3, 4

మానమోహాదులు లేనివారూ సంగదోషమును జయించినవారూ నిత్యఅధ్యాత్ములూ కామ వినివృత్తులూ సుఖదుఃఖములనే ద్వంద్వాలనుండి విముక్తులూ అయిన అమూఢులు ఆ అవ్యయపదమును పొందుతున్నారు.

ఆ స్థానమును సూర్యుడు ప్రకాశింప జేయలేడు. చంద్రుడూ అగ్నీ చెయ్యలేరు. ఎక్కడికి వెళ్ళి మళ్ళీ రారో అది నా పరమ పదము 6

నా యొక్క అంశయే జీవలోకములో సనాతన జీవమై ప్రకృతి యందున్న మనస్సుతో ఆరు అయిన ఇంద్రియములను ఆకర్షిస్తున్నది. 7

ఈశ్వరుడు ఎప్పుడు బయటికి వస్తున్నాడో ఎప్పుడు శరీరమును

పొందుతున్నాడో అప్పుడు ఆశయములను గాలి వాసనలను వలె వీనివి
గ్రహించి వెళుతున్నాడు. 8

శ్రోత్రం చక్షువూ స్పర్శన రసన ఘ్రాణములనూ మనస్సునూ
అధిష్ఠించి విషయములను సేవిస్తున్నాడు. 9

బయటికి వచ్చేవాడూ ఉన్నవాడూ అనుభవించేవాడూ గుణా
న్వితుడూ అయిన వానిని విమూఢులు చూడలేరు. జ్ఞాన చక్షువులు
చూస్తున్నారు. 10

యత్నించే యోగులు తమలో ఉన్న ఆత్మను చూస్తారు. ప్రయ
త్నము చేసేవారే అయినా అకృతాత్ములూ అవివేకులూ దీనిని చూడలేరు.

ఏది ఆదిత్యగతమో ఏది అఖిల జగత్తునూ ప్రకాశింపజేస్తున్నదో
ఏది చంద్రునిలో ఏది అగ్నిలో ఉన్నదో ఆ తేజస్సు నాది అని తెలు
సుకో 12

నేను భూమిని ప్రవేశించి ఓజస్సుచేత భూతములను ధరిస్తు
న్నాను. రసాత్మకుడగు చంద్రుడనై సర్వ ఓషధులనూ పోషిస్తున్నాను.

నేను వైశ్వానరుడను అయి ప్రాణుల దేహములను ఆశ్రయించి
ప్రాణాపాన సమాయుక్తుడనై చతుర్విధాన్నములను పక్వముచేస్తున్నాను. 14

నేను అందరి హృదయములందూ ఉన్నవాడను. నావల్ల స్మృతీ
జ్ఞానమూ మఱపూ కలుగుతున్నాయి. సర్వవేదములన్నిటి వల్లా తెలియ
దగినవాడను నేనే వేదాంతకృత్ వేదవిత్ కూడ నేనే అయి ఉన్నాను. 15

లోకములో క్షరుడూ అక్షరుడూ అని ఈ ఇద్దరు పురుషులు
కలరు. సర్వభూతములూ క్షరుడు. కూటస్థుడు అక్షరుడు అని చెప్ప
బడుతున్నాడు. 16

ఎవడు లోకత్రయాన్ని ప్రవేశించి భరిస్తున్నాడో అవ్యయుడు ఈశ్వరుడు - అన్యుడు - ఉత్తమ పురుషుడు పరమాత్మ అని చెప్పబడి ఉన్నాడు. 17

ఏ కారణముచేత నేను క్షరునికి అతీతుడనూ అక్షరునికంటె ఉత్తముడనూ అయి ఉన్నానో ఆ కారణమువల్ల లోకములో వేదములో కూడ పురుషోత్తముడుగా చెప్పబడి ఉన్నాను.

ఎవడు అసమ్మూఢుడు ఈ ప్రకారంగా నన్ను పురుషోత్తమునిగా తెలుసుకుంటున్నాడో అతడు సర్వమూ తెలిసినవాడయి సర్వభావముతోనూ నన్ను భజిస్తున్నాడు. 19

ఇట్లు గుహ్యతమమైన ఈ శాస్త్రము నాచేత చెప్పబడినది. దీనిని తెలుసుకుని మనుష్యుడు బుద్ధిమంతుడూ కృతకృత్యుడూ అవుతాడు.

16వ అధ్యాయము

దైవాసుర సంపద్విభాగ యోగము

అభయమూ సత్త్వసంశుద్ధీ జ్ఞానయోగాస్థితీ దానము దమమూ యజ్ఞమూ స్వాధ్యాయమూ తపస్సు ఆర్జవము అహింస సత్యము అక్రోధము త్యాగము శాంతి కొండెములు చెప్పకుండుట భూతదయ అలోలత్వము తేజస్సుక్షమ ధృతిశౌచము అద్రోహము నఅతిమానిత (తాను పూజించదగిన వాడనను దురభిమానము లేకుండుట) దైవీ సంపత్తి యందు పుట్టినవానికి కలుగుచున్నవి. 1, 2, 3.

దంభము దర్పము అభిమానము క్రోధము పారుష్యమూ అజ్ఞానము ఆసురీ సంపత్తియందు పుట్టినవానికి 4.

దైవీ సంపత్తి విమోచనమునూ ఆసురీ సంపత్తి నిబంధము కొరకూనని మతము. నీవు దైవీ సంపత్తి యందు జన్మించినవాడవు. కనుక దుఃఖించకు 5

ఈ లోకమునందు దైవ అసుర అని రెండు విధాల భూత సర్గములు కలవు. దైవి నీకు విస్తరముగా చెప్పబడింది. అసురము నావల్ల విను. 6

అసురజనులు ప్రవృత్తినీ నివృత్తినీ ఎరగరు. శౌచమూ ఆచారమూ వారియందు ఉండదు. సత్యమూ ఉండదు. 7

వారు జగత్తు సత్యమేలేదనీ ప్రతిష్ఠకానిది ఈశ్వరుడే లేడని. కామహేతుకమూ పరస్పర సంబంధముచే కలిగినదని చెప్పుదురు. 8

ఈ దృష్టిని అవలంబించి మనస్సుచెడి అల్పబుద్ధులూ ఉగ్రకర్ములూ శత్రువులూ జగత్తు నాశము కొరకు పుట్టుదురు. 9

పూరింపరాని కామమును ఆశ్రయించి దంభ అభిమాన మదాన్వితులూ మోహముతో అసత్ గ్రహ విషయములను పట్టి అశుచివ్రతులౌతున్నారు. 10

అపరిమితమైన ప్రలయాన్త చింతను పట్టి కామోపభోగమే పరమముగా తలచి అట్లే నిర్ణయించుకునే వారూ కామ క్రోధ పరాయణులై కామ భోగార్థము అర్థసంచయము చేస్తారు. 11

ఇది నాచేత పొందబడింది ఈ మనోరథమ్ పొందగలను ఇది కలదు ఈ ధనము కూడనాకు మరల ప్రాప్తించగలదు. 13

ఈ శత్రువు నాచేత చంపబడెను. ఇతర శత్రువులనూ చంపగలను. నేను భోగిని సిద్ధుడనూ బలవంతుడను సుఖిని. 14

కలిగినవాడను అభిజనులు కలవాడను అయి ఉన్నాను నాతో సమానుడు ఎవడు కలడు? యజ్ఞాలు చేస్తాను దానాలిస్తాను సంతోషిస్తాను అనే అజ్ఞాన విమోహితాత్ములూ 15

అనేక విధములైన చిత్త విభ్రాంతి కలవారు మోహజాల సమావృతులూ కామభోగ ప్రసక్తులూ అశుచియైన నరకమందు పడుతున్నారు. 16

ఆత్మ (స్వ) సంభావితులూ స్తబ్ధులూ ధనమానమదాన్వితులూ నామ మాత్రపు యజ్ఞములచే దంభముతో అవిధి పూర్వకముగా యాగము చేయుచున్నారు.

అహంకారము బలమూ దర్పమూ కామమూ క్రోధమూ ఆశ్రయించినవారు తమలోనూ పరులలోనూ వున్ననన్ను చాలా ద్వేషించేరు. 18

ద్వేషించేవారూ క్రూరులూ అశుభసంకల్పులు సంసార నరాధములను నేను అసురీయోనులలోనే ఎప్పుడూ తోసివేస్తాను. 19

ఆసురీ యోనులలో వచ్చిన మూఢులు జన్మజన్మలకూ నన్ను పొందకుండానే అప్పటికంటె అధమమైన జన్మపొందుదురు. 20

కామ క్రోధ లోభములు త్రివిధములగు నరకద్వారము తనకు నాశనము కలగజేసేది. కనుక ఈ మూడింటినీ విడువవలెను. 21

ఈ మూడు తమోద్వారములనుండీ విముక్తుడైన నరుడు తనకు మేలు చేసుకుంటున్నాడు, అందు మూలాన పరాంగతిని పొందు తున్నాడు. 22

ఎవడు శాస్త్రవిధిని విడిచిపెట్టి ఇష్టము వచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడో అతడు సిద్ధిని పొందడు. సుఖమూ పొందడూ పరాంగతీ పొందడు. 23

ఆ కారణమువల్ల నీకు కార్యాకార్య వవస్థలో శాస్త్రం ప్రమాణమ్. శాస్త్రవిధానము తెలుసుకుని ఇహములో కర్మచేయ నర్హుడవునీవు. 24

17వ అధ్యాయము

శ్రద్ధాత్రయ విభాగయోగము

ఎవరు శాస్త్ర విధిని విడిచి శ్రద్ధతో కూడుకున్నవారై పూజిస్తారో వారిస్థితి ఎట్టిది? సత్వరాజసమా తామసమా?—— 1

ప్రాణుల స్వభావముచే కలిగిన శ్రద్ధ సాత్త్వికీ రాజసీ తామసీఅని మూడు విధములుగా అగుచున్నది. 2

సర్వులకూ వారి సత్త్వాను రూపమైన శ్రద్ధ కలుగుతుంది. ఈ పురుషుడు శ్రద్ధామయుడు. ఎవనికి ఎట్టి శ్రద్ధోవాడు అశ్రద్ధనే. 3

సాత్త్వికులు దేవతలను పూజిస్తారు. రాజసులు యక్ష రాక్షసులను పూజిస్తున్నారు. అన్యతామసజనులు ప్రేతములనూ భూతగణములనూ పూజిస్తున్నారు. 4

అశాస్త్ర విహితమైన ఘోరతపస్సు చేసేవారు, దంభాకార సంయుక్తులు కామరాగ బలాన్వితులూ 5

శరీర స్థమయిన భూతగ్రామమును కృశింప జేసేవారూ అంతశ్శరీరమునను న్న నన్నునూ (కృశింప జేసేవారూ) అసురనిశ్చయులని తెలుసుకో 6

ఆహారముకూడా సర్వులకూ త్రివిధముగా ప్రియము. యజ్ఞము తపస్సు దానమూను. వాని ఈ భేదాలు విను 7

ఆయుస్సూ మనోబలము ఆరోగ్యమూ సుఖమూ ప్రీతీ బాగా వృద్ధి చేసేవీ రసమూ చమురూ గలవీ స్థిరములూ హృద్యములూ అయినవి సాత్త్వికులకు ప్రియములు 8

చేదు, పులుపు, ఉప్పన, ఎక్కువవేడి, తీక్ష, రూక్ష, దాహకారి దుఃఖ శోక అనారోగ్య ఆహారాలు రాజసులకు ప్రియములు. 9

నిలవ ఉన్నవీ రసము పోయిననీ దుర్గంధములూ పాచినవీ ఎంగిలవీ అశుద్ధమైనవీ అయినవి తామసులకు ప్రియము. 10

చేయదగినదే అని మనస్సును సమాధాన పఱచి శాస్త్రవిధిగా ఏ యజ్ఞము ఫలాకాంక్షలేని వారిచేత చేయబడుతున్నదో అది స్వాత్త్విక యజ్ఞము.

ఫలమును ఉపలక్షించీ (కోరీ) దంభము కొరకు కూడా ఏది చేయ బడుతుందో ఆయజ్ఞము రాజసము. 12

విధిహీనమూ అస్పష్టాన్నమూ (అన్నదానము లేనిది) మంత్ర హీనమైనదీ దక్షిణలేనిదీ శ్రద్ధలేనిదీ అయిన యజ్ఞము తామసమని చెపుతున్నారు.

దేవ ద్విజ గురుప్రాజ్ఞపూజనమూ శౌచమూ ఆర్జవమూ బ్రహ్మచర్యము అహింసా శరీర తపస్సంటారు. 14

అనుద్వేగకర సత్యమూ ప్రియహితము అయిన వాక్యమూ స్వాధ్యాయాభ్యసనమూ వాక్కుకు సంబంధించిన తపస్సు. 15

మనఃప్రసాదమూ సౌమ్యత్వమూ మౌనమూ ఆత్మవినిగ్రహమూ భావ సంశుద్ధీ అనేది మనస్సంబంధమైన తపస్సు. 16

ఫలాకాంక్షలేని వారూ యుక్తులూ అయిన నరులచేత పరమ శ్రద్ధతో ఆచరింపబడిన ఆ మూడు విధాలైన తపస్సు సాత్వికమని అంటారు. 17

సత్కారమూ గౌరవమూ పూజా కొరకు దంభముతో ఏ తపస్సు

చేయబడుతున్నదో అది చలమై అధ్రువమై రాజస తపస్సని ఈలోకములో చెప్పబడింది. 18

ఏ తపస్సు మూఢపు పట్టుదలతో శరీర పీడతోగాని ఇతరుని నాశము కొఱకుగాని చేయబడుతున్నదో అది తామసమని చెప్పబడినది. 19

ఇవ్వవలసినదే అనే నమ్మకముతో ఏ దానము దేశకాల పాత్రల వివేచనతో ప్రత్యుపకారము చేయలేని వానికొరకు ఇయ్యబడుతున్నదో ఆ దానము సాత్త్వికము 20

ప్రత్యుపకారము కోసము మళ్ళీ ఫలము ఉద్దేశించిగాని మనః క్లేశముతోగాని ఏది ఇయ్యబడుతున్నదో అది రాజసమని తలపబడుతున్నది. 21

దేశకాల పాత్ర ఔచిత్యము లేక సత్కారశూన్యముగా అమర్యాదతో ఏ దానము ఇయ్యబడుతున్నదో అది తామసదానమని ఉదహరించబడుతున్నది 22

బ్రహ్మమునకు ఓమ్ తత్ సత్ అని మూడు విధముల నిర్దేశము చెప్పబడినది. దానిచేత బ్రాహ్మణులు వేదములు యజ్ఞములు మునుపు విహితములైనవి. 23

అందువల్ల బ్రహ్మవాదినుల విధానోక్త యజ్ఞదాన తపః క్రియలు ఎప్పుడూ ఓమ్ అని చెప్పి ప్రవర్తిస్తున్నవి. 24

మోక్ష కాంక్షులచేత 'తత్' అని ఫలమును లక్ష్యముగా నుంచుకొనక వివిధ యజ్ఞతపః క్రియలూ దానక్రియలూ చేయబడుతున్నాయి. 25

సద్భావమందూ సాధుభావమందూ 'సత్' అన్నది ప్రయోగమౌతున్నది. అలాగే ఉత్తమ కర్మలోనూ 'సత్' ఉపయోగపడుతున్నది-

యజ్ఞములో, తపస్సులో దానములో స్థితి సత్ అని చెప్పబడు
తోంది. తదర్థ కర్మకూడ సత్ అనే పిలవబడుతున్నది. 27

అశ్రద్ధతో హుతమైనదీ దానము చేయబడినదీ తపస్సు చేయబడి
నదీ కర్మా ఏది ఉన్నదో అది అసత్తు అనే చెప్పబడుతుంది. అది ఇహము
కోసముకాదూ పరముకూ కాదు.

18 వ అధ్యాయము

మోక్ష సన్న్యాస యోగము

సన్న్యాసము యొక్క త్యాగము యొక్క తత్త్వము వేర్వేరుగా తెలిసికొనుటకు కోరుచున్నాను, 1

కామ్యకర్మలు ఎదలడము సన్న్యాసమని కవులు తెలుసుకుంటున్నారు. సర్వ కర్మఫల త్యాగము త్యాగముగా కొందరు చెపుతారు. 2

కొందరు మనీషులు దోషమువలె కర్మను వదలిపెట్టవలసినది అని చెపుతారు. మరికొందరు యజ్ఞదాన తపోకర్మలు విడిచిపెట్ట రాదంటారు. 3

ఆ త్యాగమును గురించి నా నిశ్చయము విను త్యాగము మూడు విధాలుగా చెప్పబడి ఉన్నది. 4

యజ్ఞదాన తపః కర్మ త్యాజ్యము కాదు. చేయదగినదే అవి బుద్ధిమంతులకు పావనములు. 5

ఈ కర్మలనైనా తగులమును ఫలమును విడిచి చేయదగినవి అని నా ఉత్తమ నిశ్చయము. 6

నిశ్చయించబడిన కర్మలు విడవడము యుక్తము కాదు. పట్టుదలవల్ల అట్టి కర్మను పరిత్యాగము చేయుట తామసత్యాగము 7

ఏ కర్మను కాయక్లేశభయమువల్ల దుఃఖమే అని విడిచి పెడతాడో అతడు రాజసత్యాగముచేసి త్యాగఫలము పొందనేలేడు 8

నియతమైన ఏ కర్మ చేయదగినదే అని, సంగమును ఫలమును విడిచి చేయబడుతున్నదో అట్టి త్యాగము సాత్వికము 9

సత్వముతో కూడినవాడూ మేధావీ ఛిన్న సంశయుడూ త్యాగి అకుశలమైన కర్మను ద్వేషించడూ కుశలమును కావాలనడు నందను షక్తుడు కాదు.

కర్మలను అశేషముగా దేహభృత్ ఎవడూ విడిచి ఉండలేడు. ఎవడు కర్మఫలము త్యజిస్తాడో అతడు త్యాగి అనిపించుకుంటాడు. 11

కర్మల ఫలము అనిష్టము ఇష్టము మిశ్రమము అని మూడు విధాలు, అత్యాగికి లోకాంతరము కలుగుచున్నది సన్యాసికి లేనేలేదు. 12

పంచకారణాలు నా నుంచి తెలుసుకో సర్వ కర్మసిద్ధికొరకు కర్మ అంతమైన సాంఖ్యములో చెప్పబడ్డాయి ఇవి. 13

అధిష్ఠానము కర్త, చేశేవి, (5+5+2) క్రియలూ, దైవమూ కారణమూ 14

శరీర వాఙ్మనస్సులతో న్యాయమైనా విపరీతమైనా ఏ కర్మను ప్రారంభిస్తున్నాడో దానికీ అయిదూ కారణములైయున్నవి. 15

వాటి సంగతి అట్లుండగా ఎవడు సంస్కరించబడని బుద్ధితో కేవలం ఆత్మను కర్తనుగా చూస్తున్నాడో ఆ దుర్మతి కనుక్కోలేడు 16

ఎవనికి నేనుకర్తను అనే తలపు లేదో ఎవని బుద్ధి విషయములను కర్మలను అంటదో అతడు ఈ లోకమంతా చంపినా వాడు చంపడమూ లేదూ, బంధింపబడనూ లేదు.

కర్మచోదనమునకు హేతువు జ్ఞానము జ్ఞేయము పరిజ్ఞాతా అని త్రివిధములుగ నున్నది. కర్మ సంగ్రహమునకు ఉపకరణము క్రియ చేసేవాడు అని మూడు విధాలుగా ఉన్నది. 18

గుణ సంఖ్యానములో జ్ఞానము కర్మ కర్త అని గుణభేదములను బట్టి మూడు విధాలుగానే ఉన్నది. వానిని కూడ విను 19

సర్వభూతములందూ ఏ జ్ఞానముతో ఒక్కటీ అవ్యయమూ అయిన భావమును చూస్తాడో - విభక్తమైనా అవిభక్తమేనని-ఆ జ్ఞానము సాత్వికమని తెలుసుకో. 20

ఏ జ్ఞానము సర్వభూతములందున్నూ పృథగ్విధములుగా ఉన్న నానా భావములను వేరువేరుగా తెలుసుకొనుచున్నదో ఆ జ్ఞానము రాజసమని తెలుసుకో 21

ఏదైతే ఏదో ఒక్క పనియందు అంతా అయినట్లు సక్తమై యుండునో దానికి హేతువులేక ఉండునో తత్వార్థముండదో అల్పముగా ఉండునో అది తామసజ్ఞానము. 22

నియతము సంగరహితమూ రాగద్వేష రహితముగా ఫలాపేక్షలేని వానిచేత చేయబడినదో అది సాత్వికము

ఫలము కోరినవాని చేతగానీ సాహంకారముతో కాని బహులాయాసముతో ఏ కర్మ చేయబడుతున్నదో అది రాజస కర్మయని చెప్పబడినది. 24

అనుబంధాలూ క్షయమూ హింసా పౌరుషమ్ తో ప్రమేయములేక పట్టుదలతో ఏ కర్మ ప్రారంభింపబడుచున్నదో అది తామస మనబడుతున్నది. 25

ముక్తసంగుడూ అనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితుడూ సిద్ధి అసిద్ధులయందు నిర్వికారుడూ సాత్వికకర్త. 26

రాగీ కర్మఫలాభిలాషీ లుబ్ధుడూ హింసాత్మకుడూ అశుచీ హర్షశోకాన్వితుడూ రాజసకర్త. 27

అయుక్తుడూ ప్రాకృతుడూ స్తబ్ధుడూ శఠుడూ బద్ధకము గలవాడూ అలసుడూ విషాదీ దీర్ఘ కర్ముడూ తామసకర్త. 28

బుద్ధీ ధైర్యమూల భేదమును గుణతః త్రివిధములుగా వేర్వేరుగా పూర్తిగా చెప్పబడుతోంది విను. 29

ఏ బుద్ధి ప్రవృత్తినీ నివృత్తినీ కార్యాకార్యములను భయమూ అభయమూ బంధమూ మోక్షమూ తెలుసుకుంటుందో అది సాత్త్వికి. 30

ఏ బుద్ధిచేత ధర్మమూ అధర్మమూ కార్యమూ అకార్యమూ ఉన్నట్లుగా కాక ఇంకొకలాగ తెలుసుకుంటున్నాడో ఆ బుద్ధి రాజసి. 31

ఏ బుద్ధి తమసావృతమై అధర్మమును ధర్మముగా ఎంచునో సర్వార్థములనూ విపరీతములుగా తలచునో అట్టి బుద్ధి తామసి. 32

ఏ ధైర్యముతో (కూడి) మనః ప్రాణేంద్రియ క్రియలను యోగమువల్ల నిలబెట్టుతున్నాడో ఆ ధైర్యము సాత్త్వికి. 33

ఏ ధైర్యముతో ఫలాకాంక్షియై ధర్మకామార్థములను అతి సంగముతో నిలవబెట్టుతున్నాడో ఆ ధైర్యము రాజసి. 34

దేనిచేత దుర్బుద్ధిగలవాడు స్వప్నము, భయము, శోకము, విషాదము మదమూ విడవకుండా ఉంటాడో అది తామసి. 35

దేనియందు అభ్యాసము వలన ఆనందము పొందుతున్నాడో దుఃఖాంతమును కూడ చక్కగా పొందుతున్నాడో ఆ సుఖమును గురించి విను. 36

ఏది ఆరంభములో విషమువలెనూ పరిణామములో అమృతోపమానముగనూ, ఆత్మబుద్ధి ప్రసాదజన్యముగనూ ఉండునో అది సాత్త్వికము. 37

ఏది విషయేంద్రియ సంయోగమువల్ల మొదట అమృతోపమానముగా ఉండేదీ పరిణామమందు విషమువలెనూ ఉండునో అది రాజసము.

ఏది మొదటా చివరా తనకు పట్టుదలనే కలుగచేస్తుందో — విద్రా లస్య ప్రమాదాలవల్ల పుట్టినదది – అది తామసమని ఉదాహరించ బడింది. 39

ప్రకృతిజములగు ఈ మూడుగుణాలచేతా ముక్తమైన సత్త్వము ఏది-గలదో అది పృథివిలోగాని స్వర్గమునందుగాని దేవతలలోగాని లేదు. 40

బ్రహ్మ క్షత్రియ వైశ్యశూద్రులకు కర్మలు స్వభావమువల్ల పుట్టిన గుణములనుబట్టి వేరువేరుగా విభజించబడ్డవి. 41

శమము దమమూ తపస్సూ శౌచమూ క్షాంతి ఆర్జవమూ జ్ఞానము విజ్ఞానమూ ఆస్తిక్యము బ్రాహ్మకర్మ, స్వభావజము. 42

శౌర్యము తేజస్సు ధృతి దక్షత యుద్ధంలో పారిపోకపోడమూ దానము ఈశ్వరభావము క్షాత్రకర్మ స్వభావజము. 43

కృషి గోరక్ష వాణిజ్యం వైశ్యకర్మ స్వభావజము. 44

పరి చర్యాత్మకము కర్మశూద్రులకి స్వభావజము. 44

తన తన స్వభావకర్మయందాసక్తిగల నరుడు సంసిద్ధిని పొందు తున్నాడు. స్వకర్మ నిరతుడు ఏరీతిగా సంసిద్ధిని పొందుతున్నాడో అది విను. 45

ఎవనివల్ల భూతములకు ప్రవృత్తి ఎవనివల్ల ఈ సర్వమూ వ్యాపించబడి ఉన్నదో అతనిని మానవుడు తనకర్మచేత ఆరాధించి సిద్ధి పొందుతాడు 46

తన ధర్మము విగుణమైనా చక్కగా అనుష్ఠింపబడిన పరధర్మము కంటె శ్రేయము. స్వభావనియతమైన కర్మ చేస్తూంటే కిల్బిషము పొందడు. 47

సహజమైనకర్మ దోషసహితమైనా విడవరాదు. పొగచేత అగ్ని వలె సర్వారంభములూ దోషముచేత కప్పబడి యున్నవి కదా ? 48

సర్వత్ర అసక్తబుద్ధిగలవాడూ జితాత్మ విగత స్పృహుడు సన్న్యాసమువల్ల పరమమైన నైష్కర్మ్యసిద్ధిని పొందు తున్నాడు. 49

సిద్ధిని పొందినవాడు ఏరీతిగా బ్రహ్మను పొందుతున్నాడో దానిని జ్ఞానపరనిష్ఠ ఏదికలదో దానిని మొత్తముగా నావల్ల తెలుసుకో. 50

విశుద్ధమైన బుద్ధితో కూడినవాడు ధైర్యముతో మనస్సును నిగ్రహించి శబ్దాది విషయములను విడిచి రాగద్వేషములను విడిచి. 51

ఏకాంతవాసీ మితాహారీ వాక్కాయమనస్సులను స్వాధీనము చేసుకొన్నవాడూ ఎప్పుడూ ధ్యానయోగపరుడూ వైరాగ్యము నాశ్రయించిన వాడూ 52

అహంకారము బలమూ దర్పమూ కామము క్రోధమూ పరిగ్రహమూ నుండి విముక్తుడై నిర్మముడూ శాంతుడూ అయినవాడు బ్రహ్మ అగుటకు సమర్థుడు 53

బ్రహ్మభూతుడు ప్రసన్నాత్ముడు దేనికీ దుఃఖించడూ దేనినీ కోరడు సర్వభూతములయెడా సమత్వమూతో నాయందు పరమభక్తిని పొందుతున్నాడు. 54

భక్తితోనన్ను తత్త్వతః ఎంతటివాడనో ఎలాటివాడనో తెలుసు కుంటున్నాడు. దానివలన నన్ను తత్త్వతః తెలిసికొని తదనంతరము నాయందు ప్రవేశిస్తున్నాడు 55

సర్వకర్మలూ సదాచేస్తూన్నవాడైనా నన్నే ఆశ్రయించువాడు నా ప్రసాదమువల్ల అవ్యయమూ శాశ్వతమూ అయిన పదమును పొందు తున్నాడు. 56

సర్వకర్మలనూ మనసుతో నాలోసన్న్యసించి నన్నేపరమ ప్రాప్యముగా ఎంచి బుద్ధియోగము ఆశ్రయించి ఎప్పుడూ నన్నేతలచుకునే వాడవు అవు 57

నాయందు చిత్తము చేర్చినవాడవు అయితే నా ప్రసాదమువల్ల సర్వ దుర్గమములనూ దాటగలవు. కాక అహంకారమువల్ల వినక పోతివా చెడిపోతావు. 58

ఒకవేళ అహంకారమాశ్రయించి యుద్ధము చేయనని తలిస్తే ఈవ్యవసాయము మిథ్య. ప్రకృతే నిన్ను నియోగింపగలదు. 57

స్వభావము చేతకలిగిన నీకర్మముచేత బాగా బంధింప బడిన వాడవై పట్టుదలవల్ల దేనిని చేయుటకు ఇష్టపడవో దానినే అవశుడవయే చేస్తావు. 60

ఈశ్వరుడు సర్వభూతముల హృదయదేశములందూ ఉంటాడు. సర్వభూతములనూ యంత్రము నారోహించిన వారినివలె త్రిప్పుతూ 61

సర్వభావములా ఆయీశ్వరునే శరణుపొందుము. అతని అనుగ్రహముచే పరమశాంతిని శాశ్వతస్థానమూ పొందగలవు. 62

ఈ విధముగా రహస్యము కంటె రహస్యమగు జ్ఞానము నాచేత నీకు చెప్పబడినది. దీనిని అశేషముగ విమర్శించి ఏ ప్రకారము అనుకుంటున్నావో అలాగు చెయ్యి. 63

సర్వ రహస్య తమమూ పరమమూ అయిన నా వాక్కు మళ్లీ విను. నీవు నాకు చాలా ఇష్టుడవు కనక నీకు హితమును చెప్పుచున్నాను. 64

మనస్సులో నన్నుంచు నాభక్తుడవౌ. నన్నారాధించు వాడవవు. నన్ను నమస్కరించు నన్నే పొందగలవు. నాకు ప్రియుడవై యున్నావు. నీకు సత్యముగా ప్రతిజ్ఞ చేస్తున్నాను 65

అన్ని ధర్మములూ పరిత్యజించి నన్నే శరణుపొందు. నేను నిన్ను సర్వపాపములనుండీ విమోచనము చేస్తాను శోకించకు. 66

ఈ గీత తపస్సులేని వానికోసము భక్తుడుకాని వానికోసమూ వినవిష్టములేని వానికోసమూ, నన్ను అసూయపడేవాని కోసమూ చెప్ప రాదు. 67

ఈ పరమగుహ్యమైన గీతాశాస్త్రమును ఎవడు నాభక్తులకు చెప్పునో వాడు నాయందు పరమభక్తినిచేసి సంశయ రహితుడై నన్నే పొందగలడు. 68

మనుష్యులలో అట్టివాని కంటె నాకు ఎక్కువ ప్రియమొనర్చు వాడు ఎవడూ లేడు. అతని కంటె నాకు ప్రియతరుడు అన్యుడు భూవిలోలేడు. 69

ఎవడు మన ధర్మయుక్తమైన ఈ సంవాదమును అధ్యయన మొనర్చునో అతని చేత జ్ఞానయజ్ఞముచే నేను ఇష్టుడనగుదును. 70

శ్రద్ధతో అసూయలేనివాడై విన్నా అతడుకూడ ముక్తుడై పుణ్యకర్మలను చేసినవారి శుభలోకములను పొందును. 71

ఇది నీచేత ఏకాగ్రమైనమనసుతో వినబడినదా? నీ అజ్ఞాన సమ్మోహము పూర్తిగా పోయిందా? 72

మోహము నష్టమైనది. స్మృతి లభించినది నీ ప్రసాదమువల్ల. స్థితుడనై నాను. సందేహము పోయినది. నీవచనము చేస్తాను. 73

ఎక్కడ యోగేశ్వరుడు కృష్ణుడూ ఎక్కడ ధనుర్ధరుడగు పార్థుడూ ఉన్నారో అక్కడ శ్రీవిజయమూ, భూతి, ధ్రువమైననీతి కలవని నామతము. 78

ఇది భగవద్గీతలో అవసరభాగమునకు తెలుగు వచనము. మూలమునకు వీలైనంత చేరువగా వచనమును తీర్చవలెనని యత్నము. ఏ వేదాంత దర్శనమునూ అనుసరించక కేవల మూలమునే యథాతథముగా ఇవ్వవలెనని యత్నించినాను.

స్వంత అభిప్రాయాన్ని చేరనివ్వకుండా ఉండాలనే నాఆశయము. గీతను తెలుగులో ఇవ్వవలెననే కాక వేరుద్దేశ్యమేమీలేదు. ఎవరు చదివినా వారికి అందినట్లు గ్రహించవలెననే ఉద్దేశము. ★

శ్రీ. గో. కృ.